# తెలుగురాష్ట్రం
దినపత్రిక

APTEL/2016/66202

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 9 | ఎడిటర్ : అయితాబత్తుల రాజశేఖర్ | శనివారం 01 మార్చి 2025 | పేజీలు 8 వెల : 5/-


published : Amlapuram Vol:10 Issue : 9 01-03-2025 Saturday Edirtor : AITHABATHULA RAJASEKHAR Pages : 8 Rs: 5/-




ఏపీ బడ్జెట్ లో వ్యవసాయానికి రూ.48,341.14 కోట్లు కేటాయింపు

2 లో..

# ఏపీ బడ్జెట్ రూ.3.22 లక్షల కోట్లు..




## అసెంబ్లీలో ప్రవేశపెట్టిన మంత్రి పయ్యావుల

### సూపర్-6 పథకాలకు భారీ కేటాయింపులు
### సంక్షేమానికి పెద్ద పీట

ఏపీ శాసనసభలో 2025-26 వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టారు. రూ.3.22 లక్షల కోట్లతో బడ్జెట్‌ను సభ ముందుకు తీసుకొచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. బడ్జెట్‌లో వ్యవసాయానికి రూ.48వేల కోట్లు కేటాయించారు. రెవెన్యూ వ్యయం రూ.2,51,162 కోట్లు, మూలధన వ్యయం అంచనా రూ.40,635 కోట్లు, రెవెన్యూ లోటు రూ. 33,185 కోట్లు, ద్రవ్య లోటు రూ.79,926 కోట్లుగా అంచనా వేశారు. అన్నదాత సుఖీభవ కోసం రూ.6,300 కోట్లు, ఏపీ జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు కోసం బడ్జెట్‌లో రూ.6,705 కోట్లు కేటాయించారు.

- మిగతా 2లో..

# సంక్షేమం, అభివృద్ధికి..
# ప్రాధాన్యత ఇచ్చేలా బడ్జెట్

## అసెంబ్లీ హాల్‌లో టీడీఎల్పీ సమావేశంలో సిఎం చంద్రబాబు



**ఎమ్మెల్యేలు నోరు అదుపులో పెట్టుకోవాలి**

**జగన్ తో జాగ్రత్త... పూర్తి అప్రమత్తంగా ఉండాలి: సీఎం చంద్రబాబు**

**ఏప్రిల్‌లోపు 'నామినేటెడ్' భర్తీ**

**టిడిపి శాసనసభపక్ష సమావేశంలో చంద్రబాబు**

జరగాలని టిడిపి అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్టీ ఎమ్మెల్యేలకు నిర్దేశించారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ బడ్జెట్ రూపకల్పన చేశామని తెలిపారు. అసెంబ్లీలోని సమావేశ గదిలో టిడిపి శాసనసభ పక్ష సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యేలకు కొన్ని హెచ్చరికలు చేసినట్లు సమాచారం. నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని,

- తరువాయి 2లో..

**అమరావతి ఫిబ్రవరి 28 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ బడ్జెట్‌కు రూపకల్పన చేశామనిసీఎం చంద్రబాబు అన్నారు. బడ్జెట్ ప్రకటన అనంతరం అసెంబ్లీ కమిటీ హాల్‌లో సీఎం చంద్రబాబు అధ్యక్షత టీడీఎల్పీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ ఇబ్బందికర పరిస్థితుల్లో కూడా ప్రజలకు మంచి బడ్జెట్ అందిస్తున్నామన్నారు. ఈ బడ్జెట్‌ను ప్రజల్లోకి విస్తతంగా తీసుకెళ్లే బాధ్యత ఎమ్మెల్యేలదేనని స్పష్టం చేశారు. కొత్తగా వచ్చిన ఎమ్మెల్యేలు సబ్జెక్టుపై అవగాహన పెంచుకోవాలని, వచ్చే ఎన్నికల్లో కూడా టికెట్ దక్కాలంటే ఎమ్మెల్యేల పనితీరులో మార్పు రావాలన్నారు. మళ్లీ అసెంబ్లీకి రావాలి అనే భావనతో ఎమ్మెల్యేల పనితీరు ఉండాలని సూచించారు. ఎంపీలు, ఎమ్మెల్యేల మధ్య సమన్వయం ఉండాలని.. ఎక్కడా విభేదాలకు తావు లేదని, గ్రూపులు కడితే సహించేది లేదని హెచ్చరించారు.

కేంద్రబడ్జెట్ తరహాలో రాష్ట్ర బడ్జెట్‌పై కూడా విస్తృత చర్చ



# నేటి నుంచి ఇంటర్ ఎగ్జామ్స్ ప్రారంభం


**మార్చి 1 నుంచి ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు**

**మార్చి 3 నుంచి సెకండియర్ ఎగ్జామ్స్**

**రాష్ట్రవ్యాప్తంగా 1,535 పరీక్ష కేంద్రాలు**

**పరీక్ష కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు... 144 సెక్షన్ అమలు**

**అమరావతి ఫిబ్రవరి 28 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**




ఏపీలో ఇంటర్ పరీక్షలకు తెర లేస్తోంది. రేపు (మార్చి 1) ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు... మార్చి 3 నుంచి ఇంటర్ సెకండియర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. మార్చి 20 వరకు పరీక్షలు జరగనున్నాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. ఇంటర్ పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా 1,535 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు

- తరువాయి 2లో..

# పోసానికి 14 రోజుల రిమాండ్ విధించిన రైల్వే కోడూరు కోర్టు

**అమరావతి ఫిబ్రవరి 28 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



సినీ నటుడు పోసాని కృష్ణమురళిని రాజంపేట సబ్ జైలుకు తరలించారు. ఆయనకు రైల్వే కోడూరు కోర్టు 14 రోజుల రిమాండ్ విధించిన సంగతి తెలిసిందే. పోసానికి ఖైదీ నంబర్ 2261ని జైలు అధికారులు కేటాయించారు. పోసానిని నిన్న రాత్రి 9 గంటల వరకు అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె పీఎస్ లో విచారించారు. అనంతరం రాత్రి 9.30 గంటలకు కోర్టులో ప్రవేశపెట్టారు. ఉదయం 5 గంటల వరకు కోర్టులో సుదీర్ఘ వాదనలు జరిగాయి. పోసాని తరపున పొన్నవోలు సుధాకర్ వాదనలు వినిపించారు. పోసానికి బెయిల్ ఇవ్వాలని కోరారు. అయితే అందుకు నిరాకరించిన

- తరువాయి 2లో..

## సంపాదకీయం

# ‘కుంభమేళా’ ...!

%నలభై ఐదు రోజుల పాటు జరిగిన మహా కుంభమేళా జనవరి 13న మొదలై, ఫిబ్రవరి 26 బుధవారంతో ముగిసింది. 66.21 కోట్ల మంది స్నానాలు ఆచరించారని, రూ.3 లక్షల కోట్లకు పైగా ఆదాయం సమకూరిందని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది. కుంభమేళా ఏర్పాట్లలో ఏదైనా అసౌకర్యం జరిగి ఉంటే తమను క్షమించాలని ప్రధాని నరేంద్రమోడీ ఎక్స్ వేదికగా భక్తులను కోరారు. కనీవినీ ఎరగని విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారీ ప్రచారం చేయడం, సంఘ్ పరివారం ప్రత్యేక దృష్టి పెట్టి కదిలించటం తదితర కారణాల వల్ల ఈసారి పెద్దసంఖ్యలో జనం కుంభమేళాలో పాల్గొన్నారు. ప్రచారం చేసినంత స్థాయిలో జాగ్రత్తలు, ఏర్పాట్లూ లేకపోవడం వల్ల ప్రయాగరాజ్‌లోనూ, ఢిల్లీలోనూ తొక్కిసలాటలు జరిగి 48 మంది భక్తులు ప్రాణాలు కోల్పోయారు. వందల మంది గాయపడ్డారు. రోడ్డు ప్రమాదాలు, అనుమానాస్పద మరణాలు, అగ్నిప్రమాదాలు, చిన్న చిన్న తొక్కిసలాటలు, గంటల తరబడి ట్రాఫిక్ రద్దీలు వంటి ఇబ్బందులు అనేకం చోటు చేసుకున్నాయి. ఏర్పాట్లలో విఐపిలకు ఇచ్చినంత ప్రాధాన్యం సామాన్య భక్తులకు ఇవ్వలేదని మొదటి రోజు నుంచీ విమర్శలు వచ్చాయి.

సాధారణంగా ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనే సామాన్య భక్తులు తమ సందర్శన ద్వారా ఆధ్యాత్మిక ప్రశాంతతను, సాంత్వనను ఆశిస్తారు. తమ విశ్వాసానికి తగ్గట్టుగా పూజాదిక విధులు నిర్వహించి, సంతృప్తి చెందుతారు. వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యమూ కలక్కుండా తగిన ఏర్పాట్లు చేయడం, అన్ని విధాలా భద్రత కల్పించటం పాలకుల విధి. ఆదిత్యనాథ్ ప్రభుత్వం రూ. 7 వేల కోట్లు వెచ్చించి, ఏర్పాట్లు చేసింది. ప్రజాప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, సెలబ్రిటీలకు ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ప్రముఖులు ఎవరు వచ్చినా ఆ వార్తలను విపరీత ప్రచారంలో పెట్టింది. కోట్లాదిమందితో నదీతీరం, క్షేత్రాలూ కిక్కిరిసిపోతున్నాబీ వందల కిలోమీటర్ల మేర రహదారులు స్తంభించిపోయినా ప్రకటనలు హోరెత్తించింది. ‘పెద్ద సంఖ్యలో’ సమీకరించటంపై చూపిన శ్రద్ధాసక్తులు జనం పడే ఇబ్బందులపై ఇసుమంత కూడా కనపరచలేదు. అవకాశానికి మించినంత జనం వస్తున్నా %-% తగిన జాగ్రత్తలు తీసుకోని ఫలితమే ఢిల్లీ రైల్వేస్టేషన్‌లోని తొక్కిసలాట అని స్పష్టమైంది. ప్రజల కన్నా ప్రచారమూ, రాజకీయ ప్రయోజనమూ ముఖ్యమన్న ధోరణి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెంటి వద్దా వ్యక్తం కావటం విచారకరం.

మొదటి తొక్కిసలాటలో భక్తులు చనిపోతే ఎంతమంది చనిపోయారో, ఎంతమంది గాయపడ్డారో 14 గంటల వరకూ సమాచారం బయటికి రాలేదు. కానీ, ఏరోజుకు ఆరోజు ఎంతమంది స్నానాలు ఆచరించారో ఠంచనుగా లెక్కలు విడుదల చేశారు. ఇంత పెద్ద కార్యక్రమంలో తొక్కిసలాట మామూలేనంటూ ఆ రాష్ట్రమంత్రి ఒకరు వ్యాఖ్యానించారు. నదీజలం తీవ్రంగా కలుషితమైందని, ప్రమాదకరమైన బ్యాక్టీరియాతో నిండిపోయిందని సాక్షాత్తూ ప్రభుత్వ కాలుష్య నియంత్రణ మండలి, జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ పరిశోధనపూర్వక నివేదికను వెల్లడిస్తే- అదంతా తప్పన్నట్టు ముఖ్యమంత్రి యోగి కొట్టిపారేశారు. నదీజలం స్నానానికే కాదుబీ తాగటానికి కూడా స్వచ్ఛంగా ఉందంటూ ఉద్ఘోషించారు. కుంభమేళాలో స్నానమాచరించని రాహూల్‌గాంధీ, ఉద్ధవ్ థాకరేకి హిందువులు ఓట్లు వేయరాదంటూ కేంద్రమంత్రి రాందాస్ అథవాలే అథమస్థాయి వ్యాఖ్యలు చేశారు. నోట్లరద్దుతో క్యూలో నిల్చొని జనం ప్రాణాలు వదిలినప్పుడు, ఆకస్మిక లాక్‌డౌన్‌తో కోట్లాదిమంది కార్మికులు నానా ఇక్కట్లూ పడినప్పుడు, రోడ్లపై నడుస్తూనే ప్రాణాలు కోల్పోయినప్పుడు, మణిపూర్‌లో మహిళలను నగంగా ఊరేగించి, హత్యాచారాలకు పాల్పడినప్పుడు నోరు విప్పని, క్షమాపణ కోరని ప్రధాని మోడీ %ొ% కుంభమేళాలో జరిగిన అసౌకర్యాలకు చింతిస్తూ, క్షమాపణలు కోరారు. ఇదంతా దేనిని సూచిస్తోంది? భక్తుల విశ్వాసాలను రాజకీయ లబ్ధిగా మార్చుకునే బిజెపి కుటిల, కుత్సిత, స్వార్థబుద్ధిని బయట పెడుతోంది. ప్రజలను మతం పేరిట విడదీసి, పబ్బం గడుపుకునే ఏహ్యమైన పాచిక కనపడుతోంది. దైనందిన బతుకులో భారాలకు, సమస్యలకు కారణమవుతూ, మతవిశ్వాసాలు, ఉద్వేగాల హంగామాతో దానిని మభ్యపెట్టాలని పాలకుల పన్నాగం. ప్రజలు దానిని అర్థం చేసుకోలేరనుకుంటే అది అజ్ఞానమే అవుతుంది.

# ఏపీ బడ్జెట్ రూ.3.22 లక్షల కోట్లు

**అమరావతి ఫిబ్రవరి 28 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ 2025-26 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ ను అసెంబ్లీలో ప్రవేశపెట్టారు.రూ. 3.22 లక్షల కోట్లతో బడ్జెట్ ను తీసుకొచ్చారు.రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఈ బడ్జెట్‌ను ప్రవేశపెట్టి, అభివృద్ధి, సంక్షేమం, రాజధాని నిర్మాణం, రైతు సంక్షేమం వంటి రంగాలకు పెద్దపీట వేసినట్లు తెలిపారు. బడ్జెట్‌లో ‘సూపర్ సిక్స్’ పథకాల అమలుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వబడింది. ‘సూపర్ సిక్స్’ పథకాలు ప్రభుత్వ మేనిఫెస్టోలో కీలకంగా ఉండగా, ఈ బడ్జెట్‌లో వాటి అమలుకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించారు.’అన్నదాత సుఖీభవ’ పథకం కింద ప్రతి రైతుకు రూ.20,000 ఆర్థిక సహాయం అందించనున్నారు. ‘తల్లికి వందనం’ పథకం ద్వారా కుటుంబంలో చదువుకుంటున్న ప్రతి విద్యార్థికి రూ.15,000 అందించబడుతుంది. ఈ పథకం ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల్లో 1వ తరగతి నుండి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల తల్లులకు వర్తిస్తుంది.



**బడ్జెట్ హైలైట్స్**

మొత్తం బడ్జెట్ - రూ. 3,22,000 కోట్లు
రెవెన్యూ వ్యయం - రూ. 2,51,162 కోట్లు
మూలధన వ్యయం - రూ. 40,635 కోట్లు
రెవెన్యూ లోటు - రూ. 33,185 కోట్లు
ద్రవ్య లోటు - రూ. 79,926 కోట్లు.

**ముఖ్యమైన రంగాలకు కేటాయింపులు**

వ్యవసాయం - రూ. 48,000 కోట్లు
పోలవరం ప్రాజెక్టు - రూ. 6,705 కోట్లు
అన్నదాత సుఖీభవ పథకం - రూ. 6,300 కోట్లు
పాఠశాల విద్య - రూ. 31,805 కోట్లు
ఉన్నత విద్య - రూ. 2,506 కోట్లు
నైపుణ్యాభివృద్ధి శిక్షణ శాఖ - రూ. 1,228 కోట్లు.

**సంక్షేమ రంగానికి భారీ కేటాయింపులు**

బీసీ సంక్షేమం - రూ. 47,456 కోట్లు
ఎస్సీ సంక్షేమం - రూ. 20,281 కోట్లు
ఎస్టీ సంక్షేమం - రూ. 8,159 కోట్లు
అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమం - రూ. 5,434 కోట్లు
మహిళా, శిశు సంక్షేమం, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమం - రూ. 4,332 కోట్లు.

**ముఖ్యమైన రంగాలు**

పంచాయతీ రాజ్ శాఖ - రూ. 18,847 కోట్లు
పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ - రూ. 13,862 కోట్లు
గృహ నిర్మాణ శాఖ - రూ. 6,318 కోట్లు
జలవనరుల శాఖ - రూ. 18,019 కోట్లు
ఆర్ అండ్ బీ (రోడ్లు %ఆ% భవనాలు) - రూ. 8,785 కోట్లు
ఇంధన శాఖ - రూ. 13,600 కోట్లు
తెలుగు భాష అభివృద్ధి %ఆ% ప్రచారం - రూ. 10 కోట్లు.

**బడ్జెట్ ప్రత్యేకతలు**

సూపర్ సిక్స్ పథకాల అమలుకు అధిక నిధులు.
తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత విద్యుత్, ఆరోగ్య భీమా వంటి పథకాలకే అధిక కేటాయింపులు,
రాజధాని అమరావతి అభివృద్ధికి ప్రాధాన్యం.
గ్రామీణ, పట్టణ అభివృద్ధికి ప్రత్యేక నిధులు.

**ఆరోగ్య బీమా, ఉచిత విద్యుత్ %-% ప్రజలకు ఊరట**

ఆరోగ్య సేవలను మెరుగుపరచడం కోసం ప్రభుత్వం హెల్త్ ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టింది. ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల బీమా సదుపాయం అందించేందుకు బడ్జెట్‌లో నిధులు కేటాయించారు. ఈ పథకం కింద కార్పొరేట్ స్థాయి వైద్యం అందించనున్నారు. అలాగే, ఎన్టీఆర్ వైద్య సేవను కొనసాగించడంతో పాటు, ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించనున్నారు. చేనేత రంగాన్ని బలోపేతం చేసేందుకు చేనేత మగ్గాలపై ఆధారపడే కుటుంబాలకు 200 యూనిట్లు, మరమగ్గాలపై ఆధారపడే వారికి 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ కేటాయించారు. నాయీ బ్రాహ్మణుల సెలూన్లకు కూడా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించనున్నారు. నివాస నిర్మాణానికి కూడా ప్రభుత్వం విశేష ప్రాధాన్యత ఇచ్చింది. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద 7 లక్షల ఇళ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు చేయగా, టిడ్కో ద్వారా 2 లక్షల ఇళ్ల నిర్మాణానికి అనుమతిచ్చారు. ఎస్సీలకు అదనంగా రూ.50,000, ఎస్టీలకు రూ.75,000 నిధులుగా కేటాయించారు. మత్స్యకారుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, చేపల వేట నిషేధ కాలంలో వారికి అందించే ఆర్థిక సహాయాన్ని రూ.10,000 నుండి రూ.20,000 కు పెంచారు. దీపం 2.0 పథకం కింద నిధులను కేటాయించడంతో పాటు, ఆదరణ పథకాన్ని పునఃప్రారంభించారు. సంక్షేమాన్ని ప్రాధాన్యమిస్తూ, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం బడ్జెట్‌లో సముచిత కేటాయింపులు చేసింది.

# సంక్షేమం, అభివృద్ధికి.. ప్రాధాన్యత ఇచ్చేలా బడ్జెట్







అనవసరమైన విషయాలు మాట్లడొద్దని హెచ్చరించినట్లు తెలిసింది. పొరపాటు మాట్లాడితే ప్రతిపక్షం అవకాశంగా తీసుకుంటుందని చంద్రబాబు తెలిపారు. ఎమ్మెల్యేలకు, ప్రజలకు, కార్యకర్తల మధ్య సమన్వయం కొరవడిందని, దీనిపై సమన్వయ కమిటీ సమావేశం ఏర్పాటు చేసుకోవాలని సూచించినట్లు తెలిసింది. రాబోయే ఎన్నికల్లో మళ్లీ గెలిచి రావాలనే పట్టుదలతో ఈ రోజు నుంచే కష్టపడి పనిచేయాలని, మీరందరూ మళ్లీ గెలవాలని అన్నారు. నాయకుల పనితీరుపై ఎప్పటికప్పుడు తాను నివేదికలు తెప్పిస్తున్నానని చెప్పారు. త్వరలో నేతలు, కార్యకర్తలను పిలిపించి ప్రత్యేకంగా మాట్లాడతానని తెలిపారు. పార్టీ నిర్మాణంపై దృష్టిపెట్టకపోతే అందరం మునుగుతామని, కార్యకర్తలు, ద్వితీయ శ్రేణి నాయకులపై దృష్టి పెట్టాలని అన్నారు. ఏప్రిల్‌లోపు నామినేటెడ్ పదవులన్ని భర్తీ చేస్తామని, మార్కెట్ యార్డులు, దేవస్థానాలకు పేర్లు ఇవ్వాలని కోరినట్లు సమాచారం. మహానాడులోపు పార్టీ పదవులు పూర్తిచేయాలని అన్నారు.

వేసవిలో అతిసార కేసులపై మంత్రులు అప్రమత్తంగా ఉండాలని ఎంపి, ఎమ్మెల్యేలను కలుపుకొని ముందుకెళ్లాలని తెలిపారు.ఇన్‌చార్జి మంత్రులు ఆధ్వర్యంలో వెంటనే సమావేశం ఏర్పాటు చేయాలని సూచించినట్లు సమాచారం. కేంద్రం నుంచి రావాల్సిన నిధులపై మంత్రులు, ఎంపిల మధ్య సమన్వయం అవసరమని అనట్లు తెలిసింది. వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కుట్రల పట్ల పూర్తి అప్రమత్తంగా ఉండాలని అనట్లు తెలిసింది. ఇటీవల జగన్ ఇంటివద్ద జరిగిన అగ్రిప్రమాద ఘటనలో కుట్ర కోణం విమర్శించినట్లు సమాచారం. నియోజకవర్గ అభివృద్ధికి నిధులు ఇవ్వాలని చీఫ్‌విప్ జివి ఆంజనేయులు, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి కోరగా ఆర్థిక పరిస్థితి ఆధారంగా తాను నిర్ణయం తీసుకుంటానని అనట్లు తెలిసింది. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్రఅధ్యక్షులు పల్లా శ్రీనివాస్, మంత్రి నారా లోకేష్, శాసనమండలి చీఫ్‌విప్ పి అనురాధ తదితరులు పాల్గన్నారు.

**జగన్ తో జాగ్రత్త... పూర్తి అప్రమత్తంగా ఉండాలి: సీఎం చంద్రబాబు**

జగన్ తో జాగ్రత్తగా ఉండాలని... జగన్ కుట్రల పట్ల పూర్తి అప్రమత్తంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. వివేకా హత్య, కోడికత్తి డ్రామాల నెపం మనపై వేశారని వెల్లడించారు. ఆనాడు మనం అప్రమత్తంగా లేక ఎన్నికల్లో నష్టపోయామని వివరించారు. అప్పటి ఇంటెలిజెన్స్ వ్యవస్థ కూడా ఆ కుట్రలను పసిగట్టలేకపోయిందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఇటీవల తాడేపల్లి ప్యాలెస్ వద్ద జరిగిన అగ్నిప్రమాదంలోనూ కుట్రకోణం ఉందని అన్నారు. తాడేపల్లి ప్యాలెస్ వద్ద జరిగిన ప్రమాదంపై సీసీ కెమెరా ఫుటేజ్ అడిగినా ఇవ్వలేదని ఆరోపించారు. ఇలాంటి పరిణామాలు జరుగుతున్న నేపథ్యంలో, టీడీపీ నేతలు ఏమరుపాటుగా ఉండొద్దని సూచించారు.

**ప్రజల సంక్షేమమే ముఖ్యం:చంద్రబాబు**

ఆర్థిక పరంగా ఇబ్బందికర పరిస్థితుల్లో ఉన్నప్పటికీ, ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ మంచి బడ్జెట్ రూపొందించామని స్పష్టం చేశారు.“గత వైసీపీ ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ నాశనమైంది. ప్రజలు ఆర్థిక విధ్వంసాన్ని గుర్తించారు. అయితే, ఇప్పుడు మన ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమతుల్యంగా నిర్వహించే విధంగా బడ్జెట్ రూపొందించింది.” అని చంద్రబాబు తెలిపారు.

**చంద్రబాబు దిశానిర్దేశం**

ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యేలు ప్రజల్లోకి వెళ్లి బడ్జెట్ ముఖ్యాంశాలను విస్తృతంగా ప్రచారం చేయాలని చంద్రబాబు సూచించారు. ప్రజలు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను, వాటి ప్రయోజనాలను అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు శాసనసభా కార్యకలాపాలపై అవగాహన పెంచుకోవాలని చంద్రబాబు హితవు పలికారు. వచ్చే ఎన్నికల్లో తిరిగి టికెట్ పొందాలంటే ప్రతి ఎమ్మెల్యే తగిన విధంగా పనితీరు చూపించాల్సి ఉంటుంది అని స్పష్టం చేశారు.

ఎమ్మెల్యేలకు కీలక సూచనలు
ప్రజా సమస్యల పరిష్కారానికి పూర్తిగా కట్టుబడి ఉండాలి.
సందేహాస్పద కార్యకలాపాలకు తావివ్వకూడదు.
ప్రభుత్వ పనితీరును సమర్థంగా ప్రజలకు వివరించాలి.
నివేదికలు, సమావేశాల్లో చురుకుగా పాల్గొని ప్రజా సంక్షేమంపై దృష్టి పెట్టాలి.

**ఎంపీలు, ఎమ్మెల్యేలు సమన్వయంతో పని చేయాలి**

ఎంపీలు, ఎమ్మెల్యేలు సమన్వయంతో పని చేయాలని చంద్రబాబు సూచించారు. గ్రూపులుగా విడిపోయి వ్యవహరించడం సహించబోమని, ఏ విషయంలోనూ విభేదాలకు తావులేకుండా పరస్పర సహకారంతో ముందుకు సాగాలని స్పష్టం చేశారు.“ప్రభుత్వ పనితీరును ప్రజల్లోకి చక్కగా తీసుకెళ్లాలని, అందరి కృషితోనే విజయాన్ని సాధించగలం” అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.చంద్రబాబు స్పష్టం చేసినట్లు, మళ్లీ అసెంబ్లీలోకి రావాలన్న సంకల్పం ఎమ్మెల్యేల్లో ఉండాలి. తమ నియోజకవర్గాల్లో ప్రజలతో మమేకమై, వారి నమ్మకాన్ని పొందేలా పనిచేయాలని సూచించారు.ప్రజా బలోపేతమే విజయానికి మార్గమని, ప్రతి ఎమ్మెల్యే ప్రజా సమస్యల పరిష్కారానికి పాటుపడాలని చంద్రబాబు తెలిపారు.టీడీఎల్పీ సమావేశం పార్టీ ఎమ్మెల్యేలకు స్పష్టమైన మార్గదర్శకంగా నిలిచింది. ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈ బడ్జెట్ ద్వారా నిరూపించామని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రభుత్వ పనితీరును ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే బాధ్యత ఎమ్మెల్యేలదేనని చంద్రబాబు మరోసారి గుర్తు చేశారు.

## నేటి నుంచి ఇంటర్ ఎగ్జామ్స్ ప్రారంభం

చేశారు. ప్రతి 20 ఎగ్జామ్ సెంటర్లకు ఒక ఫ్లయింగ్ స్క్వాడ్ ఉంటుంది. కాగా, విద్యార్థులు పరీక్ష సమయానికి గంట ముందే ఎగ్జామ్ సెంటర్ల వద్దకు చేరుకోవాల్సి ఉంటుంది. పరీక్ష కేంద్రాల వద్ద ఎటువంటి ఘటనలు జరగకుండా పోలీసులు 144 సెక్షన్ విధించారు. పరీక్ష కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు అమర్చారు. కాగా, ఇంటర్ ఫస్టియర్ పరీక్షలకు 5,00,963 మంది జనరల్ విద్యార్థులు... 44,581 మంది ఒకేషనల్ విద్యార్థులు హాజరుకానున్నారు. ఇంటర్ సెకండియర్ పరీక్షలకు 4,71,021 మంది జనరల్ విద్యార్థులు హాజరుకానున్నారు.

## పోసానికి 14 రోజుల రిమాండ్ విధించిన రైల్వే కోడూరు కోర్టు

న్యాయమూర్తి... పోసానికి రిమాండ్ విధించారు. మార్చి 13 వరకు పోసాని రిమాండ్ ఖైదీగా ఉండనున్నారు. మరోవైపు విచారణ సందర్భంగా పోసానిపై కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. మహిళల గురించి పోసాని చేసిన వ్యాఖ్యలు లైంగిక వేధింపుల కిందకే వస్తాయని పేర్కొంది.

# బడ్జెట్‌పై ఎవరేమన్నారు..?

## రాష్ట్ర పునర్నిర్మాణానికి పునాది : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

అమరావతి ఫిబ్రవరి 28 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

సంక్షేమం, అభివృద్ధి, సుస్థిరపాలన లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. 2025–26 సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ ఎపికి దిక్సూచిలా నిలుస్తుందని తెలిపారు. గత పాలనలో విధ్వంసమైన రాష్ట్రాన్ని నిలబెట్టేందుకు ప్రతిక్షణం పనిచేస్తున్నామని అన్నారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి వీలుగా కేటాయింపులు జరిపామని పేర్కొన్నారు. కీలక రంగాలకు, సంక్షేమ పథకాలకు భారీగా నిధులు కేటాయించామని చెప్పారు. స్వర్ణాంధ్ర – 2047 విజన్‌లోని పది సూత్రాల లక్ష్యసాధనకు వారధిగా బడ్జెట్ నిలుస్తుందని వివరించారు. పేదరిక నిర్మూలనలో భాగంగా వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ కింద రూ.2000 కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా సూపర్‌సిక్స్ పథకాలకు ప్రాధాన్యత ఇచ్చామని, అన్నదాత సుఖీభవ కోసం రూ.6300 కోట్లు, తల్లికి వందనం కోసం రూ.9407 కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. అలాగే బిసిలకు రూ.47,456 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ఆదరణ–3 పథకం కోసం రూ.1000 కోట్లు ప్రకటించి అండగా నిలిచామని తెలిపారు. బిసి వర్గాల గృహ నిర్మాణానికి అదనంగా రూ.50 వేలు, వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు అందించే సాయాన్ని ఈ ఏడాది నుండి రూ.20వేలు ఇవ్వబోతున్నామని వివరించారు. మత్స్యకారులకు ఆర్థికసాయం కింద రూ.230 కోట్లు కేటాయించినట్లు వివరించారు. రైతన్నకు అండగా నిలిచేలా రూ.48,431 కోట్లు, జలవనరులశాఖకు రూ.18019 కోట్లు, విద్యాశాఖకు రూ.34311 కోట్లు, ఎస్‌సిలకు రూ.20218 కోట్లు, ఎస్‌టిలకు రూ.8159 కోట్లు, మైనార్టీలకు రూ.5434 కోట్లు ప్రకటించామని తెలిపారు. అభివృద్ధి ఉంటేనే ఆదాయం వస్తుందని, అందువల్లే ఆయా ప్రాజెక్టులకు సమృద్ధిగా నిధులు కేటాయించినట్లు వివరించారు.



### రాష్ట్ర ఆర్థిక స్థితిని పట్టాలెక్కించే బడ్జెట్
### డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్

రాష్ట్ర వార్షిక బడ్జెట్ కేటాయింపులు సంక్షేమం, సుస్థిరాభివృద్ధి లక్ష్యంగా ఉన్నాయని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్దిక పరిస్థితిని అస్తవ్యస్తం చేసిందని, తమ కూటమి ప్రభుత్వం ఆర్దిక క్రమశిక్షణతో రెవిన్యూ లోటు , ద్రవ్యలోటు తగ్గించే చర్యలు చేపట్టిందన్నారు. అన్ని శాఖలకు కేటాయింపులు పెరగడంతో పాటు మూలధన వ్యయాన్ని రూ.40,636 కోట్లకు పెంచడం ద్వారా మౌలిక వసతులు రాష్ట్రంలో పెరుగుతాయన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర రాబడి పెంపుదలకు ఈ బడ్జెట్ ఉపయోగపడుతుందన్నారు. ఇప్పటికే అందిస్తున్న పింఛన్ల పెంపుదల, దీపం–2 పథకాలకు నిధులు కేటాయించడం ద్వారా సూపర్ సిక్స్ హామీల పట్ల కూటమి ప్రభుత్వం తన నిబద్ధతను చాటుకుందన్నారు. తల్లికి వందనం పథకాన్ని ఈ ఏడాది మే నుంచి అమలు చేసేందుకు రూ.9,407కోట్లు , అన్నదాత సుఖీభవ కింద ప్రతి రైతుకు సహాయం అందేలా ప్రణాళికలు సిద్దమయ్యాయన్నారు. సాగునీటి రంగానికి రూ.18,019కోట్లు కేటాయింపులు ఓ శుభపరిణామమన్నారు. జలజీవన్ మిషన్‌కు బడ్జెట్‌లో ప్రాధాన్యం దక్కిందన్నారు.

### రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమానికి తోడ్పడేదిగా లేదు : సిపిఎం రాష్ట్ర కమిటీ

రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమానికి తోడ్పడేదిగా బడ్జెట్ లేదు. పైగా లక్షల కోట్లు అదనంగా అప్పు తేబోతున్నారు. బడ్జెట్ అంచనాలను పరిశీలిస్తే రూ.80 వేల కోట్ల ద్రవ్యలోటును పూడ్చుకునేందుకు ప్రజలపై అదనపు భారాలు వేసేదిగా ఉంది. పన్ను ఆదాయం రూ.14 వేల కోట్లు, పన్నేతర ఆదాయం రూ.12 వేల కోట్లు పెంచి చూపడం ద్వారా ఇది ప్రజలపై భారాలు పెంచుతుంది లేదా అనుకున్న ఆదాయం రాలేదంటూ పథకాలకు కోతపెట్టే ప్రమాదముంది. అన్ని పథకాలకు కేటాయింపులు చూపడం కోసం ఆచరణాత్మకం కాని ప్రతిపాదనలు చేసినట్లు అనిపిస్తోంది.

### ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్
### విద్యాశాఖ మంత్రి లోకేష్

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ అందించాలని రాష్ట్రప్రభుత్వం విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకుందని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. ఇది స్థానిక సంస్థలపై ఆర్థిక భారాన్ని తగ్గించడమే కాకుండా ఉపాధ్యాయులు, విద్యార్థులపై ఒత్తిడి తగ్గిస్తోందని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పాఠశాల విద్యను దేశంలోనే మొదటి స్థానంలో నిలబెట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందని వెల్లడించారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం తల్లికి వందనం పథకాన్ని రానున్న ఆర్థిక సంవత్సరం నుంచి ప్రారంభించడానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించామని పేర్కొన్నారు. రాష్ట్రంలో 1 నుంచి 12వ తరగతి వరకు చదువుకునే ప్రతి విద్యార్థికి ఈ పథకాన్ని వర్తింపచేస్తామని వివరించారు. విద్యకు మొత్తంగా రూ.34,311 కోట్లు కేటాయించామని, గతేడాది కంటే రూ.2076కోట్లు అధికమని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యావ్యవస్థను బలోపేతం చేయడంలో తమ చిత్తశుద్ధికి అద్దం పడుతోందని తెలిపారు. రానున్న ఐదేళ్లల్లో ఎపి మోడల్ విద్యావ్యవస్థను తీసుకురావాలన్న తన సంకల్పానికి బడ్జెట్‌లో తాజాగా కేటాయించిన నిధులు దన్నుగా నిలుస్తాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో నవీన ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించడం హర్షణీయమన్నారు. దీంతో రాష్ట్ర యువత అంతర్జాతీయ స్థాయి అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఆస్కారమేర్పడుతుందని పేర్కొన్నారు.

### ఎవరికీ మేలు చేయని బడ్జెట్
### శాసనమండలి ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ

కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఎవరికీ మేలు చేయని విధంగా ఉందని వైసిపి శాసనమండలి ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ విమర్శించారు. శుక్రవారం అసెంబ్లీ బయట ఆయన మీడియాతో మాట్లాడుతూ, . గత ప్రభుత్వాన్ని దూషించడం, సిఎం చంద్రబాబు, ఆయన తనయుడు లోకేష్‌ను పొగడ్తలతో ముంచెత్తడానికే ప్రసంగం సరిపోయిందని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల కేటాయింపులు ఎక్కడా లేవని, సూపర్ సిక్స్ అంటూ ప్రజలను నమ్మించి మోసం చేశారని అన్నారు. ప్రతి విద్యార్థికి రూ.15 వేలు, నిరుద్యోగులకు రూ.3000, రైతులకు రూ.20 వేలు భరోసా అని చెప్పినా వాటికి కేటాయింపులు అరకొరగానే ఉన్నాయని వివరించారు. రాష్ట్రంలో 81 లక్షల మంది విద్యార్థులు ఉంటే వారికి తల్లికి వందనం ఇవ్వాలంటే దాదాపు రూ.12 వేల కోట్లు కావాల్సి ఉండగా . రూ.9400 కోట్లే కేటాయించారని అన్నారు. 52 లక్షల మంది రైతులకు వైసిపి ప్రభుత్వం రైతు భరోసా ఇచ్చిందని, అంతమందికీ ఇవ్వాలంటే రూ.12 వేల కోట్ల అవసరం ఉంటే అరకొర కేటాయింపులతో సరిపెట్టారని అన్నారు. . మార్కెట్ ఇంటర్వెన్షన్ కింద గతంలో రూ.3000 కోట్లు కేటాయిస్తే ఈ ప్రభుత్వం రూ.300 కోట్లు కేటాయించిందని విమర్శించారు. ఈ సమావేశాల్లో ప్రభుత్వ వైఫల్యాలను వైసిపి నిలదీస్తుందన్నారు.. ఎమ్మెల్సీలు కుంభా రవిబాబు, వరుదు కల్యాణి, బొమ్మి ఇజ్రాయిల్ కూడా బడ్జెట్‌ను విమర్శించారు.

### ప్రజలను మభ్యపెట్టే బడ్జెట్ : కె.రామకృష్ణ

ప్రజలను మభ్యపెట్టేదిగా, మోసపూరితంగా రాష్ట్ర బడ్జెట్ ఉందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ విమర్శించారు. ఏలూరులో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పేరు గొప్ప.. ఊరు దిబ్బ అన్న చందంగా ఉందని ఎద్దేవా చేశారు. రెవిన్యూ లోటు, ద్రవ్య లోటును ఆస్తులు విక్రయించడం ద్వారా, లేదా అప్పుల ద్వారా పూడుస్తారా? లేక ప్రజలపై భారాలు వేస్తారా? అనేది బడ్జెట్‌లో స్పష్టత ఇవ్వలేదన్నారు. వ్యవసాయ రంగానికి కేటాయింపులు అరకొరగా ఉన్నాయన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిన నరేంద్ర మోడీని మంత్రి పొగడటం విడ్డూరంగా ఉందన్నారు.

### అంకెల గారడీ : షర్మిల

కూటమి ప్రభుత్వ తొలి బడ్జెట్ సంఖ్యలు ఘనం, కేటాయింపులు శూన్యం అన్నచందంగా ఉందని పిసిసి చీఫ్ షర్మిల అన్నారు. ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా, ఎన్నికల వాగ్ధానాలను విస్మరించి బడ్జెట్‌ను రూపొందించారని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలకు, ఇతర హామీలకు ఎగనామం పెట్టారని విమర్శించారు. ఇది మంచి ప్రభుత్వం కాదని, ముంచే ప్రభుత్వమని బడ్జెట్‌తో నిరూపితం అయ్యిందన్నారు. ధరల స్థిరీకరణ నిధికి రూ.300 కోట్లు ఇవ్వడం రైతులకు ద్రోహం చేయడమేనని చెప్పారు. తల్లికి వందనం పథకానికి రూ.12,600 కోట్లు కావాల్సి ఉండగా, రూ.9,407 కోట్లే కేటాయించారని తెలిపారు. అంటే రూ.3 వేల కోట్ల మేర విద్యార్థుల సంఖ్యలో కోత పెడతారని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఊసే లేదన్నారు.

## ఏపీ బడ్జెట్ లో వ్యవసాయానికి రూ.48,341.14 కోట్లు కేటాయింపు



అమరావతి ఫిబ్రవరి 28 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఏపీ ప్రభుత్వం ఈ ఏడాది వ్యవసాయ రంగానికి రూ.48,341.14 కోట్ల బడ్జెట్ కేటాయించి, రైతులకు మరింత మద్దతుగా నిలిచింది. విత్తన రాయితీ పంపిణీ కోసం రూ.240 కోట్లు, ఎరువుల బఫర్ స్టాక్ నిర్వహణ కోసం రూ.40 కోట్లు కేటాయించడం ద్వారా రైతుల భారం తగ్గించేందుకు చర్యలు తీసుకుంది. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు రూ.61.78 కోట్లు కేటాయించడంతో సహజ పద్ధతుల ద్వారా సేంద్రీయ వ్యవసాయాన్ని అభివృద్ధి చేసే ఉద్దేశంతో ఉంది. రైతులు వ్యవసాయ యాంత్రీకరణను ప్రోత్సహించేందుకు రూ.219.65 కోట్లు కేటాయించగా, వడ్డీలేని రుణాల కోసం రూ.250 కోట్లు కేటాయించడం రైతులకు ఆర్థిక భరోసా కల్పించనుంది.

### సంక్షేమ పథకాల అమలుకు రూ.9,400 కోట్లు

అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ వంటి సంక్షేమ పథకాల అమలుకు రూ.9,400 కోట్లు కేటాయించడం ద్వారా రైతులకు ప్రత్యక్ష ఆర్థిక సహాయం అందించనున్నారు. ఉచిత పంటల బీమా కోసం రూ.1,023 కోట్లు కేటాయించగా, వ్యవసాయ శాఖకు రూ.12,401.58 కోట్లు, ఉద్యాన శాఖకు రూ.930.88 కోట్లు కేటాయించారు. వ్యవసాయ రంగానికి అనుబంధంగా ఉన్న పట్టుపరిశ్రమ, సహకార శాఖ, పశు సంవర్ధక శాఖ, మత్స్య పరిశ్రమలకు కూడా గణనీయమైన నిధులను కేటాయించడం ద్వారా ప్రభుత్వం విస్తృతంగా వ్యవసాయాభివృద్ధికి దోహదపడుతోంది.

### నీటివనరుల అభివృద్ధికి పెద్దపీట

నీటివనరుల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ప్రభుత్వం రూ.12,903.41 కోట్లు కేటాయించింది. ఉచిత వ్యవసాయ విద్యుత్ పథకానికి రూ.12,773.25 కోట్లు కేటాయించడంతో రైతులకు ఉచిత విద్యుత్ అందించేందుకు బలమైన చర్యలు తీసుకుంది. ఉపాధి హామీ పథకానికి రూ.6,026.87 కోట్లు కేటాయించడంతో గ్రామీణ ప్రజలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆశిస్తున్నారు. ఎన్టీఆర్ జలసిరికి రూ.50 కోట్లు కేటాయించడంతో నీటి వనరుల పరిరక్షణకు మరింత ప్రాధాన్యత ఇచ్చారు. మొత్తం మీద, ఈ బడ్జెట్ ద్వారా వ్యవసాయ రంగం మరింత అభివృద్ధి చెందడానికి, రైతులకు ఆర్థికంగా మద్దతుగా నిలిచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుందని చెప్పవచ్చు.




## ఆంధ్రప్రదేశ్ బడ్జెట్‌లో విద్యా రంగానికి భారీ కేటాయింపులు




అమరావతి ఫిబ్రవరి 28 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీలో 2025–26 సంవత్సరానికి సంబంధించి రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ ఏడాది బడ్జెట్ మొత్తం 3.22 లక్షల కోట్లుగా నిర్దేశించబడింది, ఇందులో 48 వేల కోట్లతో వ్యవసాయ బడ్జెట్‌ను రూపొందించారు. బడ్జెట్‌లో ముఖ్యంగా విద్యా రంగానికి భారీగా నిధులను కేటాయించారు. పాఠశాల విద్యాశాఖకు రూ.31,805 కోట్లు, ఉన్నత విద్యాశాఖకు రూ.2,506 కోట్లు కేటాయించారు. విద్యార్థుల నాణ్యతా విద్యను మెరుగుపరిచే లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ అందించనున్నట్లు ఆర్థిక మంత్రి ప్రకటించారు. ఈ నిర్ణయంతో విద్యుత్ ఛార్జీల భారం స్థానిక సంస్థలపై తగ్గనుంది.

బడ్జెట్లో భారీగా రాజధాని అమరావతికి కేటాయింపులు

### మున్సిపాల్టీలకు కొత్త విధానాలు %-% అభివృద్ధికి ప్రాధాన్యత

మున్సిపాల్టీలకు స్వేచ్ఛ కల్పించే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. 2024 ఏప్రిల్ నెల నుంచి తమ బిల్లులను తామే చెల్లించే స్వతంత్ర హక్కును మున్సిపాల్టీలకు ఇచ్చారు. ఇంతకు ముందు మున్సిపాల్టీల చిన్నపాటి బిల్లుల చెల్లింపులను సంబంధిత శాఖ సెక్రటరీ ఆమోదించాల్సిన విధానం అమలులో ఉండేది. అయితే, నూతన బడ్జెట్ ప్రకారం, నగరాభివృద్ధికి ప్రైవేట్ భాగస్వామ్యంతో ప్రాజెక్టులను చేపట్టనున్నారు. ప్రాజెక్టుల నిధుల కొరత తీర్చేందుకు 2 వేల కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అభివృద్ధి ప్రణాళికల అమలుకు అవసరమైన నిధులను సమకూర్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈసారి బడ్జెట్‌లో తొలిసారిగా తెలుగు భాషాభివృద్ధికి నిధులు కేటాయించడం విశేషం. తెలుగు భాషకు ప్రాముఖ్యతనిచ్చే ఉద్దేశ్యంతో రూ.10 కోట్లు కేటాయించారు. భాషా సంరక్షణ, ప్రచార కార్యక్రమాలు నిర్వహించేందుకు ఈ నిధులను వినియోగించనున్నారు. అదనంగా, మద్యపానం, మాదకద్రవ్యాల వినియోగంపై వ్యతిరేక ప్రచారం కోసం ప్రత్యేక నిధులు కేటాయించారు. నవోదయం 2.0 స్కీమ్ కింద మద్యపాన వ్యతిరేక ప్రచార కార్యక్రమాలకు నిధులు మంజూరు చేశారు. గత ప్రభుత్వ హయాంలో మద్యం విక్రయాల ద్వారా ఆదాయాన్ని పెంచే విధానాన్ని విమర్శిస్తూ, ప్రస్తుత ప్రభుత్వం మద్యపానాన్ని నియంత్రించేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు



## ప్రజాహిత బడ్జెట్
### పురంధేశ్వరి

అమరావతి ఫిబ్రవరి 28 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



ఏపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజాహిత బడ్జెట్ అని రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి పేర్కొన్నారు. శుక్రవారం విజయవాడలో పురంధేశ్వరి మాట్లాడుతూ.. "రాజకీయంలో మచ్చలేని పార్టీ బీజేపీ అని చెప్పగలం. గతంలో స్కాముల ప్రభుత్వాలను చూశాం..ఇప్పుడు స్కీముల ప్రభుత్వాన్ని చూస్తున్నాం. ఇప్పటికిప్పుడు ఎన్నికలు నిర్వహించినా కూడా బీజేపీకి 52 శాతం ఓట్లు వస్తాయని ఓ సర్వేలో తేలింది" అని అన్నారు.

## మే నెల నుంచి 'తల్లికి వందనం': మంత్రి నారాయణ

అమరావతి ఫిబ్రవరి 28 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



'తల్లికి వందనం' పథకంపై మంత్రి నారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు. మే నెలలో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలను అమలు చేయనున్నట్లు స్పష్టం చేశారు. దీంతో పేద విద్యార్థుల తల్లులకు ఏడాదికి రూ.15 వేలు అకౌంట్లోకి జమ కానున్నాయి. కాగా నేడు ప్రవేశపెట్టిన బడ్జెట్లో 'తల్లికి వందనం' పథకానికి ప్రభుత్వం రూ.9,407 కోట్లు కేటాయించిన విషయం తెలిసిందే.

## బడ్జెట్‌ను సభ్యులందరూ స్టడీ చేయాలి : స్పీకర్ అయ్యన్నపాత్రుడు

అమరావతి ఫిబ్రవరి 28 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



2025–26 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.3,22,359 కోట్లతో వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టారు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశ పెట్టారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ ప్రసంగం ముగిసిన తర్వాత.. ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సభలోని సభ్యులను ఉద్దేశించి కీలక సూచనలు చేశారు. నష్టపోయిన రాష్ట్రాన్ని కాపాడే బాధ్యత అందరిపై ఉందన్నారు. చాలా మంది కొత్త సభ్యులు ఉన్నారని. ఎన్నో బడ్జెట్‌లను సూచిన సభ్యులు కూడా ఉన్నారన్నారు. బడ్జెట్‌ను సభ్యులందురు అందరూ చదవి అవగాహన చేసుకోవాలన్నారు. బడ్జెట్ పత్రాలను అన్ని పెన్ డ్రైవ్‌లో ఇస్తామని.. బడ్జెట్‌ను అందరూ స్టడీ చేయాలన్నారు. అసెంబ్లీలో బడ్జెట్‌ను కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, ఎంపీలు కేశినేని చిన్ని , రాజ్యసభ సభ్యులు సానా సతీష్.. అసెంబ్లీలో పయ్యావుల కేశవ బడ్జెట్ ను విజిటర్స్ గ్యాలరీలో ఉండి వీక్షించారు.






తెలుగురాష్ట్రం దినపత్రిక
https://epaper.teluguraastram.com
శనివారం 01 మార్చి 2025

# గుర్తుతెలియని వాహనం ఢీకొని ఇద్దరు యువకులు మృతి







రావులపాలెం ఫిబ్రవరి 28 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఐ.పోలవరం మండలం పాతఇంజరం వద్ద అర్ధరాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని ఇద్దరు యువకులు మృతి. ముమ్మిడివరం మండలం కర్రివానిరేవు బూరుగుపేటకు కు చెందిన మట్టా ఆకాష్ రెడ్డి (21), బల్లగేటు సెంటర్కు,టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ వీధికి చెందిన దొమ్మేటి అభి (19) అక్కడక్కడ మృతి చెందారు. స్పోర్ట్స్ బైక్ (కేటీమ్)పై మరో ఇద్దరు స్నేహితులతో కలిసి యానం వైపు నుండి తమ స్వగ్రామం కు వస్తూండగా పాతఇంజరం వద్ద రాత్రి ఆగి ఉన్న లారీని కొట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. ఇద్దరూ సంఘటనా స్దలంలోనే మృతి. మృతదేహాలను ముమ్మిడివరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహిస్తున్నారు. ఈ మేరకు ఐ.పోలవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రీ సర్వే పై అవగాహన ర్యాలీ..

## జాయింట్ కలెక్టర్ చిన్న రాముడు..




కడియం ఫిబ్రవరి 28 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

కడియం మండలం దుళ్ళ గ్రామంలోతూర్పుగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు.. సమగ్ర భూ సర్వే పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రీ సర్వే నిర్వహించడం జరుగుతుందని కావున ప్రతి ఒక్కరూ భూమి కలిగిన ప్రతి ఒక్కరు కూడా తమ యొక్క భూమిని స్థితిగతులను దస్తావేజులు వివరాలు తెలుపుతూ సర్వే చేయించుకోవాలని ఆయన అన్నారు. తూర్పుగోదావరి జిల్లా సర్వే ండా ఆఫీసర్ తూర్పుగోదావరి జిల్లా ల్యాండ్ ఆఫీసర్. బి లక్ష్మీనారాయణ, తహసిల్దార్ సునీల్ కుమార్ , మండల సర్వే భువనేశ్వరి, మరియు వివిధ గ్రామ సర్వేర్లు , గ్రామ సెక్రెటరీ,బి.మహేష్, వీఆర్వో బుజ్జమ్మ, రైతులు ముమ్మిడి నాగేశ్వరరావు, కంటిపూడి శ్రీనివాస్, కంటిపూడి సత్యనారాయణ, చిట్టూరి వెంకన్న చౌదరి, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు

# రావులపాలెంలో ఉచిత చికెన్ ఎగ్ మేళాలు

## - ఎగబడిన జనం



రావులపాలెం ఫిబ్రవరి 28 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

బర్డ్ ఫ్లూ దెబ్బకు చికెన్, కోడి గుడ్ల వ్యాపారం కుదేలైంది. బర్డ్ ఫ్లూ తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో చికెన్, గుడ్లు తినొచ్చని అధికారులు చెబుతున్నా జనం మాత్రం వాటి జోలికి వెళ్లడానికి జంకుతున్నారు. దీంతో పౌల్ట్రీ వ్యాపారులు, రెస్టారెంట్ల నిర్వాహకులు పశు సంవర్ధక శాఖ అధికారులతో కలిసి ఉచితంగా చికెన్ వంటకాలతో మేళాలు నిర్వహించి తిరిగి సాధారణ పరిస్థితులను తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం సాయంత్రం కోనసీమ ముఖద్వారం రావులపాలెంలో చికెన్, గుడ్లు తినండి.. ఆరోగ్యంగా ఉండండి అంటూ




రెండు చోట్ల చికెన్ మేళాలు నిర్వహించారు. చికెన్, గుడ్డు తినడం వల్ల ప్రస్తుతం ఎలాంటి ఇబ్బంది లేదని అవగాహన కల్పిస్తూ ఉచితంగా చికెన్ మంచూరియా, చికెన్ పకోడీ, బాయిల్డ్ ఎగ్ వంటి వంటకాలను వడ్డించారు. దీంతో జనం తండోపతండాలుగా తరలి వచ్చారు. బారులు తీరి చికెన్ వంటకాలను కడుపు నిండా ఆరగించారు.

## ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల

# భద్రతకు పటిష్ట చర్యలు

### - ఈవీఎంల గోదామును తనిఖీ చేసిన డి.ఆర్.ఓ రాజకుమారి



ముమ్మిడివరం ఫిబ్రవరి 28 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల భద్రతకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని జిల్లా రెవెన్యూ అధికారి బి.ఎల్.ఎన్. రాజకుమారి తెలిపారు. శుక్రవారం ఆమె ముమ్మిడివరం ఎయిమ్స్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో ఈవీఎంలను భద్రపరచిన గోదామును అధికారులతో కలిసి పరిశీలించారు. నెలవారి తనిఖీలో భాగంగా గోదాము సీళ్ళను తనిఖీ చేసి రిజిస్టర్ లో సంతకం చేశారు. ఈవీఎంల భద్రతకు ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సిబ్బందిని ఆదేశించారు.భారత ఎన్నికల సంఘం మార్గ నిర్దేశాల మేరకు నెలకోసారి ఈవీఎంల గోదామును తనిఖీ చేయడం జరుగుతుందని ప్రతి మూడు నెలలకోసారి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవిఎంల గోదామును తనిఖీ చేసి సమగ్ర నివేదికను ఎన్నికల సంఘానికి పంపించడం జరుగుతుందని డిఆర్ఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డిటి శివరాజ్, ముమ్మిడివరం డిప్యూటీ తహసిల్దార్ గోపాలకృష్ణ, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రావులపాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

# ఆకట్టుకున్న సైన్స్ ఎగ్జిబిషన్



రావులపాలెం ఫిబ్రవరి 28 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా రావులపాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులతోసైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. అలాగే ప్రయోగశాలలో పలు ప్రయోగాలను ప్రదర్శించి వాటి ఉపయోగాలను విద్యార్థులకు వివారించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో వివిధ పనులలో సైన్స్ ప్రత్యక్ష పరోక్షంగా ఇమిడి ఉంటుందన్నారు. సర్వ సృష్టికి, టెక్నాలజీకి, ఈ సైన్స్ ఎంతగానో దోహదపడుతుందని మనిషి మేధస్సు పెరగడానికి వివిధ సైన్స్ ప్రయోగాలు ఉపయోగపడతాయని అన్నారు. ప్రయోగాత్మకంగా చేసే పని ఏదైనా ప్రతిఫలాన్నిస్తుందని చెప్పారు.సర్ సి.వి.రామన్ తన సైన్స్ మేదస్సుతో ప్రపంచంలోనే గుర్తింపు కలిగిన రామన్ ఎఫెక్ట్ కనుగొన్నారని, ఆయన ప్రతిభను గుర్తించి ఆయనకు నోబెల్ బహుమతి ప్రధానం చేసారని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కే.రజిని, డాక్టర్ సుభాషిని, సుమలత, బి.శ్రీనివాసరావు, సౌజన్య, బి.పి.ఎన్.రెడ్డి, ఎన్.ఎస్.ఎస్ అధికారి ఎస్.అరుణ్ కుమార్, సుందర్ రామిరెడ్డి , యువరాజ్ సిద్ధార్థ, రాజేంద్ర, దుర్గాదేవి, శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మానవ వనరుల అభివృద్ధి మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ,ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్, రియల్ టైమ్ గవర్నెన్స్ శాఖ మంత్రి వర్యులు శ్రీ నారా లోకేష్‌తో గౌరవ శాసనసభ్యులు శ్రీ అయితాబత్తుల ఆనందరావు

# రాష్ట్ర పునః నిర్మాణం దిశగా వార్షిక బడ్జెట్

- 3.22 లక్షల కోట్లతో అభివృద్ధి,సంక్షేమమే ఎజెండాగా బడ్జెట్ కేటాయింపులు
- ప్రజలకు అనుగుణంగా 25-26 బడ్జెట్
- కొత్తపేట ఎమ్మెల్యే సత్యానందరావు

కొత్తపేట, ఫిబ్రవరి 28 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునః నిర్మాణం చేసేలా ఎన్డీఏ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 2025 -26 వార్షిక బడ్జెట్ ఉందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆలోచనా విధానాలకు అనుగుణంగా, రాష్ట్ర అభివృద్ధి ,ప్రజా సంక్షేమం కోసం అధికంగా కేటాయింపులు చేస్తూ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ రూపొందించడం చాలా సంతోషంగా ఉందని వెల్లడించారు. రూ.3.22 లక్షల కోట్లతో ప్రవేశ పెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల వారికి ప్రయోజనం చేకూర్చేలా ఉందని సత్యానందరావు పేర్కొన్నారు. వ్యవసాయ బడ్జెట్ రూ.48 వేల కోట్లు, పాఠశాల విద్యాశాఖకు రూ.31,806 కోట్లు, బీసీ సంక్షేమానికి రూ.23,260 కోట్లు, వైద్య ఆరోగ్య శాఖకు రూ.19,265 కోట్లు, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖకు రూ.18,848 కోట్లు, జలవనరుల శాఖకు రూ.18,020 కోట్లు, పురపాలక శాఖకు రూ.13,862 కోట్లు, ఇంధన శాఖకు రూ.13,600 కోట్లు, రవాణా శాఖకు రూ.8,785 కోట్లు, వ్యవసాయ శాఖకు రూ.11,632 కోట్లు, సాంఘిక సంక్షేమం కోసం రూ.10,909 కోట్లు, ఆర్థికంగా



వెనుకబడినవారి సంక్షేమంకోసం రూ.10,619 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. ఏపీలోని ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్, ప్రాజెక్టుల గ్యాప్ ఫండింగ్ స్కీమ్‌కు రూ.2వేలకోట్లు, తొలిసారిగా భాషాభివృద్ధికి నిధుల కేటాయిస్తూ తెలుగు భాషాభివృద్ధికి రూ.10 కోట్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ స్కాలర్‌షిప్‌లకు రూ.3,377కోట్లు, మనబడి పథకానికి రూ.3,486 కోట్లు, తల్లికి వందనం పథకానికి రూ.9,407 కోట్లు, బాల సంజీవని పథకానికి రూ.1,163 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. అమరావతి నిర్మాణానికి రూ.6,000 కోట్లు, రోడ్ల నిర్మాణం, మరమ్మతులకు రూ.4,220 కోట్లు, పోర్టులు, ఎయిర్‌పోర్టులు రూ.605 కోట్లు, ఆర్టీజీఎస్‌కు రూ.101 కోట్లు, ఐటీ, ఎలక్ట్రానిక్స్‌కు రాయితీలు రూ.300 కోట్లు, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ రూ.27,518 కోట్లు, ఆదరణ పథకానికి రూ.1000 కోట్లు, మనబడి పథకానికి రూ.3,486 కోట్లు, తల్లికి వందనం పథకానికి రూ.9,407 కోట్లు, దీపం 2.%ఉ% పథకానికి రూ.2,601 కోట్లు, బాల సంజీవని పథకానికి రూ.1,163 కోట్లు, చేనేత, నాయీబ్రాహ్మణుల ఉచితవిద్యుత్‌కు రూ.450కోట్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ స్కాలర్‌షిప్‌లకు రూ.3,377కోట్లు, స్వచ్ఛ ఆంధ్రకు రూ.820 కోట్లు, ఎస్సీ, ఎస్టీల ఉచిత విద్యుత్‌కు రూ.400 కోట్లు, అన్నదాత సుఖీభవ పథకానికి రూ.6,300 కోట్లు, ధరల స్థిరీకరణ నిధి రూ.300 కోట్లు, సాగునీటి ప్రాజెక్టులకు రూ.11,314 కోట్లు, పోలవరం నిర్మాణానికి రూ.6,705 కోట్లు, జల్‌జీవన్ మిషన్‌కు రూ.2,800 కోట్లు, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన రూ.500 కోట్లు కేటాయింపు చేసామన్నారు. అంతేకాకుండా గత ప్రభుత్వం పెట్టి వెళ్ళిన బకాయిలు చెల్లించామని చెప్పారు. జూన్ 12, 2024 నాటికి ఉన్న రూ.23,556 కోట్ల బకాయిలు చెల్లించామని, రూ.9,371 కోట్ల బకాయిలు కేంద్రానికి చెల్లించడం ద్వారా 74 కేంద్ర ప్రాయోజిత పథకాలను పునః ప్రారంభించామన్నారు. నీటి పారుదల, రహదారుల బకాయిలు రూ.12,735 కోట్లు చెల్లించామని వివరించారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ ప్రభుత్వం ప్రజలకు అనుగుణంగా 2025-26 బడ్జెట్ ను రూపొందించిందని ఎమ్మెల్యే సత్యానందరావు తెలిపారు.

శనివారం
01 మార్చి 2025
జాతీయ, అంతర్జాతీయ వార్తలు

అంతర్జాతీయ వార్తలు

తెలుగురాష్ట్రం దినపత్రిక
https://epaper.teluguraastram.com

## అమెరికా కాంగ్రెస్‌లో అవినీతి అరికట్టేందుకు

# జీతాల పెంపు: మస్క్ సలహా

అమెరికా : అమెరికా చట్టసభ అయిన కాంగ్రెస్‌లో అవినీతిని కట్టడి చేయాలంటే.. సభ్యులకు జీతాలు పెంచాలని డోజ్ సారథి ఎలాన్ మస్క్ సలహా ఇచ్చారు. ఈమేరకు ఆయన సోషల్ మీడియా ఎక్స్‌లో పోస్టు చేశారు. "కాంగ్రెస్ సభ్యులు, సీనియర్ ఉద్యోగులు అవినీతికి పాల్పడకుండా ఉండాలంటే వారికి చెల్లింపులను పెంచాలి. లేకపోతే ఇందుకు ప్రజలు 1000 రెట్లు మూల్యం చెల్లించాల్సి రావచ్చు" అని మస్క్ పేర్కొన్నారు.

కానీ, డిసెంబర్‌లో కాంగ్రెస్ ముందుకువచ్చిన ప్రభుత్వ వ్యయాల బిల్లులో చట్టసభ సభ్యుల వేతనాలను 3.8శాతం లేదా 6,600 డాలర్ల వార్షిక పెంపును అడ్డుకొన్నారు. వాస్తవానికి చట్టసభ సభ్యులు ఏటా 1,74,000 డాలర్ల వేతనం పొందుతున్నారు. దీనిని చివరిసారిగా 2009లో పెంచారు.



తాజాగా తన ప్రతిపాదనపై వస్తున్న వ్యతిరేకతను కూడా మస్క్ కొట్టి పారేశారు. ఇది నిరంతరం జరిగే వ్యవహారంగా ఎలా చెబుతారని ప్రశ్నించారు. అమెరికాలోని ప్రభుత్వ సలహాదారులు చాలామంది గతంలో కూడా కాంగ్రెస్ సభ్యులకు వేతన పెంపును ప్రతిపాదించారు. ఇది ప్రతిభావంతులు ప్రభుత్వ ఉద్యోగాల్లో చేరేందుకు సహకరిస్తుందన్నారు. చట్టసభ ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలు పెంచడంలో సింగపూర్ ముందుంటుంది. ఆ దేశ ప్రధాని లీ కువాన్ యూ ఉద్యోగులకు మంచి జీతాలు ఇవ్వడం వల్ల వారు అవినీతి పనులు చేయకుండా అడ్డుకుంటుందని పేర్కొన్నారు.

ప్రభుత్వ వ్యయాలను కట్టడి చేయడం కోసం ట్రంప్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీని ఏర్పాటుచేశారు. దీని పగ్గాలను మస్క్‌కు అప్పగించారు. ఆయన వేల మంది ఉద్యోగులను తొలగించేందుకు సిఫార్సు చేస్తున్నారు. తాను సిబ్బందిని తగ్గించడంతోపాటు.. బాగా పనిచేసేవారిని ఉన్నత స్థానాలకు తీసుకొస్తానని కూడా చెప్పారు.

## ఉద్యోగుల తొలగింపులు..

# ట్రంప్ నిర్ణయానికి జడ్జి బ్రేక్

వాషింగ్టన్: అమెరికా ప్రభుత్వ వ్యయాల తగ్గింపు ప్రణాళికల్లో భాగంగా పలు విభాగాల్లో పెద్ద ఎత్తున కోతలు విధిస్తున్న ట్రంప్ సర్కారుకు ఎదురుదెబ్బ తగిలింది. భారీ సంఖ్యలో ఫెడరల్ ఉద్యోగులను తొలగిస్తూ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయాన్ని యూఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి విలియం అల్సప్ అడ్డుకున్నారు. ట్రంప్ నిర్ణయాన్ని నిలిపివేస్తూ ఆదేశాలు జారీ చేశారు. పర్సనల్ మేనేజ్‌మెంట్ కార్యాలయానికి అలాంటి అధికారాలు లేవని న్యాయమూర్తి స్పష్టం చేశారు. తొలగింపు ఉత్తర్వులను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆదేశించారు.



ఉద్యోగుల కోతలపై ట్రంప్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ కొన్ని కార్మిక యూనియన్లు కోర్టును ఆశ్రయించాయి. పలు ఏజెన్సీల్లో దాదాపు ప్రొబేషనరీ సిబ్బంది అందర్నీ తొలగిస్తున్నారని, ఇది చట్ట వ్యతిరేకమని వారు ఆరోపించారు. దీనిపై విచారణ జరిపిన న్యాయమూర్తి అల్సప్ కీలక వ్యాఖ్యలు చేశారు. "పర్సనల్ మేనేజ్‌మెంట్ కార్యాలయానికి తన సొంత సిబ్బందిని తొలగించే హక్కు ఉంది గానీ.. ఇతర విభాగాల్లో కోతలు విధించే అధికారం లేదు. ఫెడరల్ ఏజెన్సీలే తమ విభాగాల్లో సిబ్బంది నియామకాలు, తొలగింపులు నిర్వహించుకునేలా కాంగ్రెస్ వాటికి అధికారం కల్పించింది. కోతలపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చట్టవ్యతిరేకంగా కన్పిస్తోంది" అని న్యాయమూర్తి వెల్లడించారు.

అమెరికా ప్రభుత్వానికి చెందిన పలు ఫెడరల్ ఏజెన్సీల్లో దాదాపు 2లక్షల మంది ఫెడరల్ ఉద్యోగులు ఉన్నారు. వీరిలో చాలామందిని విధుల నుంచి తొలగించాలని ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ నేతృత్వంలోని డోజ్ నిర్ణయించింది. దీన్ని అధ్యక్షుడు ట్రంప్ కూడా సమర్థించారు. దీంతో లక్షలాది మంది ఉద్యోగుల్లో ఆందోళన నెలకొంది. తాజాగా కోర్టు నిర్ణయంతో వారికి తాత్కాలిక ఊరట లభించినట్లయ్యింది.

అధ్యక్షుడిగా ఎన్నికైన నాటి నుంచి ట్రంప్ దూకుడు నిర్ణయాలు తీసుకుంటున్న విషయం తెలిసిందే. అయితే ఈ వివాదాస్పద చర్యలను కోర్టులు అడ్డుకుంటూనే ఉన్నాయి. ఇప్పటికే జన్మతః పౌరసత్వం రద్దు చేస్తూ ట్రంప్ సంతకం చేసిన కార్యనిర్వాహక ఉత్తర్వులను కోర్టు నిలిపివేసింది. ఆ తర్వాత శరణార్థులకు సంబంధించి తీసుకున్న నిర్ణయానికి వెస్ట్ కోస్ట్‌లోని మరో న్యాయమూర్తి అడ్డుకట్ట వేశారు.

# ముంబై తీరంలో ఘోర ప్రమాదం..

## జాలర్లను రక్షించిన సైన్యం



ముంబై: అరేబియా సముద్రంలో ఘోర ప్రమాదం తప్పింది. శుక్రవారం ఉదయం జాలర్లతో వెళ్లిన ఓ బోటు మంటల్లో చిక్కుకుంది. అయితే భారత సైన్యం సకాలంలో స్పందించడంతో అందులో ఉన్నవాళ్లంతా ప్రమాదం నుంచి క్షేమంగా బయటపడ్డారు.

శుక్రవారం వేకువజామున రాయ్‌గఢ్ జిల్లా అక్షి అలీబాగ్ వద్ద సముద్రంలో ఈ ఘటన చోటు చేసుకుంది. మంటలు చెలరేగి బోటు నుంచి పొగ వస్తుండడం గమనించిన స్థానికులు అధికారులకు సమాచారం అందించారు. అప్రమత్తమైన ఇండియన్ కోస్ట్ గార్డ్, ఇండియన్ నేవీలు సంయుక్తంగా రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించాయి. బోటులో చిక్కుకున్న జాలర్లను క్షేమంగా బయటకు తెచ్చాయి. బోటు 80 శాతం కాలిపోగా.. 20 మంది జాలర్లు ప్రమాదం నుంచి బయటపడినట్లు అధికారులు తెలిపారు. ప్రమాదానికి గురైన బోటు స్తాకరక్షి గ్రామానికి చెందిన రాకేష్ మూర్తికి చెందిందిగా నిర్ధారించారు. ప్రమాదానికి గల కారణాలపై స్పష్టత రానప్పటికీ. . షార్ట్ సర్క్యూట్ వల్లే ప్రమాదం జరిగి ఉంటుందని ప్రాథమికంగా భావిస్తున్నారు.

## నడ్డా స్థానంలో ఎవరు..

# 15 రోజుల్లో బీజేపీకి కొత్త అధ్యక్షుడు!



**ఢిల్లీ: బీజేపీలో కీలక పరిణామాలు చోటుచేసుకునే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా స్థానంలో కొత్త అధ్యక్షుడిని 15 రోజుల్లో నియమించే అవకాశం ఉన్నట్టు పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. దీంతో, జేపీ నడ్డా వారసుడు ఎవరు అనేది ఆసక్తికరంగా మారింది. ఈ నేపథ్యంలో అధ్యక్ష రేసులో కీలక నేతల పేర్లు వినిపిస్తున్నాయి.**

బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా స్థానంలో కొత్త చీఫ్‌ను వెతికే పనిలో ఉంది కాషాయ పార్టీ. ఈ నేపథ్యంలో మార్చి 15వ తేదీ నాటికి కొత్త జాతీయాధ్యక్షుడిని నియమించే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపారు. అయితే, బీజేపీ రాజ్యాంగం ప్రకారం.. జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకునే ప్రక్రియను ప్రారంభించే ముందు కనీసం సగం రాష్ట్ర యూనిట్లలో సంస్థాగత ఎన్నికలు పూర్తి చేయాలి. ఇప్పటికి 12 రాష్ట్రాల్లో పార్టీ సంస్థాగత ఎన్నికలు పూర్తి అయ్యింది. మరో ఆరు రాష్ట్రాల్లో యూనిట్ చీఫ్‌ల ఎన్నికలకు ప్రణాళిక సిద్ధం చేస్తోంది. ఇదే సమయంలో వచ్చే ఏడాది పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఆయా రాష్ట్రాల్లో బలోపేతం చేసే దిశగా బీజేపీ అడుగులు వేస్తోంది. వచ్చే ఏడాది తమిళనాడు, బెంగాల్, ఉత్తరప్రదేశ్, అస్సాం, గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

మరోవైపు.. బీజేపీ అధ్యక్షుడి రేసులో పలువురి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. మహారాష్ట్ర బీజేపీ అగ్రనేత వినోద్ తావడే, బీజేపీ పార్టీ జనరల్ సెక్రటరీ సునీల్ బన్సల్, రాజస్థాన్ మాజీ సీఎం వసుంధర రాజే, మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పేర్లు ఉన్నట్టు సమాచారం.

ఇదిలా ఉండగా.. 2019లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నడ్డా పార్టీ బాధ్యతను స్వీకరించారు. జనవరి 2020లో బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా జేపీ నడ్డా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రస్తుత కేంద్ర హోంమంత్రి అమిత్ షా నుండి నడ్డా అధ్యక్ష బాధ్యతలు స్వీకరించారు. ?కాగా, లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా ఆయన పదవీకాలాన్ని జూన్ 2024 వరకు పొడిగించిన విషయం తెలిసిందే. దీంతో, కొత్త అధ్యక్షుడి కోసం బీజేపీ ప్లాన్ చేస్తోంది. ఈ నేపథ్యంలో కీలక బాధ్యతలు ఎవరికీ ఇస్తారనే చర్చ మొదలైంది. బీజేపీ హైకమాండ్ సైతం పలువురి పేర్లను పరిశీలిస్తున్నట్టు సమాచారం. రాష్ట్ర ఇన్‌ఛార్జ్‌లను కూడా తమ దృష్టిలో ఉన్న వారి పేర్లను పంపించాలని కోరినట్టు తెలుస్తోంది.

## ఢిల్లీ అసెంబ్లీ గేట్ వద్ద

# ఆప్ ఎమ్మెల్యేల నిరసన




న్యూఢిల్లీ: ఆప్‌కు చెందిన ప్రతిపక్ష నేత ఆతిశీ సహా సస్పెండైన ఎమ్మెల్యేలు గురువారం ఢిల్లీ అసెంబ్లీ గేట్ వద్దే ధర్నాకు దిగారు. వారంతా అసెంబ్లీ ఆవరణలోకి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో, గేటు వెలుపలే నిరసన చేపట్టారు. మంగళవారం అసెంబ్లీలో లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ప్రసంగం సమయంలో ఆప్ సభ్యులు అంతరాయం కలిగించారు.

సీఎం కార్యాలయంలో ఉన్న భగత్ సింగ్, అంబేడ్కర్ చిత్రపటాలను బీజేపీ ప్రభుత్వం తొలగించడంపై ప్లకార్డులతో నిరసనకు దిగారు. దీంతో, ప్రభుత్వం ప్రవేశపెట్టిన తీర్మానం మేరకు ఆప్‌కు చెందిన 22 మంది ఎమ్మెల్యేలకుగాను సభలో ఉన్న 21 మందిని మూడు రోజులపాటు సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ విజేంద్ర గుప్తా ప్రకటించారు. అనంతరం ఆప్ ఎమ్మెల్యేలందరూ అసెంబ్లీ ప్రాంగణంలో నిరసన తెలిపారు. తిరిగి గురువారం అసెంబ్లీ ప్రారంభమవగానే ఆవరణలోకి వచ్చేందుకు ఆప్ ఎమ్మెల్యేలు ప్రయత్నించగా సెక్యూరిటీ సిబ్బంది గేటు వద్దే వారిని అడ్డుకున్నారు. దీనిపై ఆతిశీ మండిపడ్డారు.

బీజేపీ నియంతృత్వ పోకడలకు హద్దే లేకుండా పోతోందన్నారు. అసెంబ్లీ గేటు వెలుపలే పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి ఆమె ధర్నాకు దిగారు. అంబేడ్కర్ ఫొటోలున్న ప్లకార్డులను చేబూని 'జై భీం, బీజేపీ నియంతృత్వం చెల్లదు'అంటూ కంజర వాయిస్తూ నినాదాలు చేశారు. 'అసెంబ్లీలో జై భీం అని నినాదాలు చేసినందుకే మమ్మల్ని మూడు రోజుల పాటు సస్పెండ్ చేశారు. ఈ రోజు, మమ్మల్ని అసెంబ్లీ ప్రాంగణంలోకి కూడా అడుగుపెట్టనివ్వలేదు. ఇది చాలా తప్పు. ప్రతిపక్షం గొంతు మీరెలా నొక్కుతారు? యావత్తు ప్రతిపక్షాన్ని అసెంబ్లీకి దూరంగా ఎలా ఉంచుతారు?'అని ఆప్ ఎమ్మెల్యే కుల్దీప్ కుమార్ ప్రశ్నించారు.

**మాకు సమయమివ్వండి..: రాష్ట్రపతికి ఆప్ లేఖ**

శాసన సభ్యులను అసెంబ్లీ ఆవరణలోకి రాకుండా అడ్డుకోవడంపై ఆప్‌నకు చెందిన ప్రతిపక్ష నేత, మాజీ సీఎం ఆతిశీ గురువారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు లేఖ రాశారు. 'రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్, షహీద్ భగత్ సింగ్‌ల చిత్రపటాలను బీజేపీ ప్రభుత్వం ఢిల్లీలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల నుంచి తొలగించింది. ఈ చర్య ఈ ఇద్దరు మహనీయులకే కాదు, దళితులు, వెనుకబడిన, అణగారిన వర్గాల వారికీ అవమానం.

ఈ చర్యను ఆప్ వ్యతిరేకించింది. అసెంబ్లీలో దీనిపై ప్రస్తావించేందుకు ప్రయత్నించిన ఆప్ ఎమ్మెల్యేలను స్పీకర్ మూడు రోజులపాటు అప్రజాస్వామికంగా సస్పెండ్ చేశారు'అని ఆ లేఖలో ఆతిశీ వివరించారు. 'గురువారం, అసెంబ్లీ గేటు వద్ద భారీ బారికేడ్లు, పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసిన బీజేపీ ప్రభుత్వం శాసనసభ్యులను అసెంబ్లీ ఆవరణలోకి రానివ్వలేదు. ప్రజలెన్నుకున్న ప్రజా ప్రతినిధులను శాసనసభలోకి రానివ్వకపోవడం అప్రజాస్వామికం. తీవ్రమైన ఈ విషయంలో మీరు తక్షణమే జోక్యం చేసుకుని, 28వ తేదీన మీతో మాట్లాడేందుకు ఆప్ ఎమ్మెల్యేలకు సమయం ఇవ్వగలరు'అని అందులో కోరారు.

# మీరు ఫిల్టర్ వాటర్ తాగుతున్నారా? క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందట!



మీరు రోజూ ఫిల్టర్ వాటర్ తాగుతున్నారా? అయితే క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయట! ఫిల్టర్ ప్రక్రియలో భాగంగా వాడే క్లోరిన్ వల్ల వివిధ రకాల క్యాన్సర్లు పెరిగే అవకాశం ఉందని తాజాగా జరిగిన పరిశోధనల్లో వెల్లడైంది. నీటి ద్వారా ఒంట్లోకి చేరే ట్రైహాలోమీథేన్ (టీహెచ్ఎం), నైట్రేట్‌తో ప్రోస్టేట్ క్యాన్సర్ ముప్పు పెరుగుతుందని శాస్త్రవేత్తలు తేల్చారు. వేగంగా వ్యాపించే కణుతులకు ఈ రసాయనాలకు ఎక్కువ సంబంధం ఉందని వివరించారు. ఈ నేపథ్యంలోనే పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.

**ఫిల్టర్ వాటర్‌తో క్యాన్సర్**

%సాధారణంగానే మనం తాగే నీటిని శుద్ధి చేసేందుకు క్లోరిన్ అనే రసాయనాన్ని వాడుతుంటారు. దీని వల్ల నీటిలో ఉండే హానికారక క్రిములు, ఇన్?ఫెక్షన్లు వ్యాపించే బ్యాక్టీరియాను తొలగిపోతాయని నిపుణులు చెబుతున్నారు. అయితే, నీటిని శుద్ధి చేసే ప్రక్రియలో వాడే క్లోరిన్?తో ట్రైహాలోమీథేన్ (టీహెచ్ఎం) అనే కారకం ఉత్పత్తి అవుతుందని వెల్లడించారు. ఇది అనేక ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుందని.. ముఖ్యంగా క్యాన్సర్? ముప్పును పెంచుతున్నట్లు వివరించారు. దీని వల్ల మూత్రాశయ క్యాన్సర్ 33శాతం ముప్పు ఉందని, పెద్దపేగు క్యాన్సర్ 15శాతం వచ్చే అవకాశం పెరుగుతున్నట్లు పేర్కొన్నారు. ఇంకా గర్భిణీలకు గర్భస్రావం, తక్కువ బరువుతో జననం, శిశువుల్లో ఇతర సమస్యలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు.


తాగునీటిలో సాధారణంగా కనిపించే కాలుష్య కారకాల్లో నైట్రేట్ ఉంటుందుని నిపుణులు చెబుతున్నారు. పొలాల్లో వాడే ఎరువులు, పశుపెంపకం కేంద్రాల నుంచి వచ్చే వ్యర్థాల్లో నైట్రేట్ అధిక మోతాదులో ఉంటుందని వివరిస్తున్నారు. అది భూగర్భజలాల్లోకి, వర్షాల ద్వారా నదుల్లోకి చేరుతుందని వెల్లడిస్తున్నారు. నిజానికి ఈ పదార్థం ప్రకృతిలో భాగమై అయినా, మానవ చర్యల ఫలితంగా దీని సహజ చక్రం మారిపోతోందని పేర్కొన్నారు.

**ఏంటీ పరిశోధన?**

దీర్ఘకాలం పాటు నీటి ద్వారా శరీరంలోకి చేరే నైట్రేట్, టీహెచ్ఎంల వల్ల ప్రోస్టేట్ క్యాన్సర్ ముప్పు పెరుగుతుందా అన్న విషయంపై శాస్త్రవేత్తలు అధ్యయనం చేశారు. స్పెయిన్‌లోని బార్సిలోనా ఇన్‌స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ హెల్త్ శాస్త్రవేత్తలు ఈ పరిశోధన చేపట్టారు. ఇందుకోసం 2008 నుంచి 2013 మధ్య స్పెయిన్‌లోని ఆసుపత్రుల్లో చికిత్స పొందిన 697 మంది ప్రోస్టేట్ క్యాన్సర్ బాధితుల వివరాలను విశ్లేషించారు. ఇందులో వేగంగా వ్యాపించే కణితులు 97 మందిలో ఉన్నాయని కనిపెట్టారు. 8 ఏళ్ల వయసు వచ్చినప్పటి నుంచి ఎంత పరిమాణంలో నైట్రేట్, టీహెచ్ఎంలు తీసుకున్నారనే విషయాన్ని పరిశీలించారు. వారు ఏ ప్రాంతంలో నివసించారు? ఎలాంటి నీరు తాగారు? జీవితకాలంలో ఎంత పరిమాణంలో నీరు తాగారు? అక్కడి భూగర్భజలాల్లోని రసాయనాల తీరు వంటి వివరాలను పరిశీలించారు.

**ఏం తేలింది?**

ఇందులో నైట్రేట్ పరిమాణం ఎంత పెరిగితే ప్రోస్టేట్ క్యాన్సర్ ముప్పు అంత పెరుగుతుందని శాస్త్రవేత్తలు కనిపెట్టారు. రోజుకు సరాసరిన 6 మిల్లీగ్రాముల కన్నా తక్కువగా నైట్రేట్ తీసుకునేవారితో పోలిస్తే 14 మిల్లీగ్రాముల కన్నా అధికంగా పొందేవారికి లో గ్రేడ్ లేదా మీడియం గ్రేడ్ ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చే ప్రమాదం 1.6 రెట్లు ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు. వీరికి దూకుడుగా వ్యాపించే ప్రోస్టేట్ కణితి వచ్చే ముప్పు 3 రెట్లు ఎక్కువని వెల్లడించారు.



# ఈపీఎఫ్ వడ్డీ రేటు.. ఈసారి 8.25శాతమే..

దిల్లీ: ఉద్యోగుల భవిష్య నిధి ఖాతాల్లో నిల్వలపై వడ్డీరేటు ఖరారైంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గానూ 8.25 శాతం వడ్డీరేటునే కొనసాగించాలని నిర్ణయించారు. ఈ మేరకు శుక్రవారం జరిగిన సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు ఈపీఎఫ్ఓ వర్గాలు వెల్లడించాయి. 2023-24 ఆర్థిక సంవత్సరానికి కూడా ఇదే వడ్డీని చెల్లించిన సంగతి తెలిసిందే.




సీబీటీ నిర్ణయాన్ని కేంద్ర ఆర్థిక శాఖకు పంపనున్నారు. ప్రభుత్వం నుంచి ఆమోదం వచ్చిన తర్వాత వడ్డీ రేటును ఈపీఎఫ్ఓ అధికారికంగా నోటిఫై చేస్తుంది. ఆ తర్వాత వడ్డీ మొత్తాన్ని ఈపీఎఫ్ఓ 7 కోట్ల చందాదారుల ఖాతాల్లో జమ చేస్తుంది. సీబీటీ ప్రతిపాదనలపై కేంద్ర ఆర్థికశాఖ త్వరలోనే నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది.

అంతకు ముందు 2022 మార్చిలో 2021-22 సంవత్సరానికి గానూ ఈపీఎఫ్ వడ్డీ రేటును 8.1శాతానికి తగ్గించారు. వడ్డీ రేటు ఇంత తక్కువగా ఉండటం 1977-78 తర్వాత మళ్లీ అప్పుడే కావడం గమనార్హం. ఆ తర్వాత రెండేళ్ల పాటు స్వల్పంగా పెంచుతూ వచ్చిన ఈపీఎఫ్ఓ.. తాజాగా స్థిరంగా ఉంచడం గమనార్హం.

**గత పదేళ్లలో ఈపీఎఫ్ వడ్డీ రేట్లు ఇలా ఉన్నాయి..**

**2014-15 : 8.75 శాతం**
**2015-16 : 8.8 శాతం**
**2016-17 : 8.65 శాతం**
**2017-18 : 8.55 శాతం**
**2018-19 : 8.65 శాతం**
**2019-20 : 8.5 శాతం**
**2020-21 : 8.5 శాతం**
**2021-22 : 8.1 శాతం**
**2022-23 : 8.15 శాతం**
**2023-24 : 8.25 శాతం**

## క్రిప్టో ర్యాలీకి బ్రేక్.. 80 వేల డాలర్ల స్థాయికి

# పడిపోయిన బిట్ కాయిన్

అమెరికా : క్రిప్టోకరెన్సీ బిట్‌కాయిన్ విలువ భారీగా క్షీణించింది. శుక్రవారం నాటికి ఏకంగా 80 వేల డాలర్లకు పడిపోయింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల విధింపు చర్యల నేపథ్యంలో దీని విలువ మూడున్నర నెలల కనిష్ఠానికి చేరింది. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నిక తర్వాత బిట్‌కాయిన్ విలువ అనూహ్యంగా పుంజుకున్న సంగతి తెలిసిందే. క్రిప్టో కరెన్సీ విషయంలో నిబంధనలు సడలిస్తానని ఆయన సంకేతాలు ఇవ్వడంతో ఒక దశలో బిట్‌కాయిన్ ఏకంగా 1,00,000 డాలర్ల మార్కును దాటేసింది. అయితే, ఆ తర్వాత ట్రంప్ టారిఫ్ నిర్ణయాలు, వాణిజ్య యుద్ధభయాలతో ఈ క్రిప్టో కరెన్సీ ర్యాలీకి బ్రేక్ పడింది. అటు ఇథేరియమ్‌లో 1.5 బిలియన్ డాలర్ల హ్యాకింగ్ నేపథ్యంలో పెట్టుబడిదారుల్లో నెలకొన్న అనిశ్చితి కూడా బిట్‌కాయిన్ క్షీణించడానికి కారణమైంది.



ఇటీవల కొన్నిరోజుల పాటు 86 వేల డాలర్ల వద్ద స్థిరంగా ఉన్నట్లే కన్పించిన బిట్‌కాయిన్.. ఆ తర్వాత క్రమంగా నష్టాల్లో ట్రేడ్ అవుతూ వస్తోంది. గత సెషన్‌లో 4.2 శాతం కుంగి 80,792 డాలర్లకు పడిపోయిన దీని విలువ.. తాజాగా 80 వేల డాలర్లకు దిగొచ్చింది. దీంతో బిట్‌కాయిన్ మార్కెట్ విలువ 1.611 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది. క్రిప్టోపై నెలకొన్న అనిశ్చితి నేపథ్యంలో ఇతర ప్రధాన కరెన్సీలు కూడా పతనమయ్యాయి. ఇథేరియమ్ 7 శాతం, ఎక్స్‌పీఆర్ 5 శాతం, బీఎన్‌బీ 4 శాతం, సొలానా 3.9 శాతం మేర కుంగాయి. అలాగే, డోజీకాయిన్, కార్డానో, చైనా లింక్, ట్రోన్, సుయి, అవలాంచె, స్టెల్లార్, లిట్‌కాయిన్, హెడారా వంటి ఇతర క్రిప్టోల విలువలు కూడా 2 నుంచి 8 శాతం మేర క్షీణించాయి.

# పాకిస్తాన్‌లో బాంబు పేలుడు : ఐదుగురు మృతి, పలువురికి గాయాలు



పాకిస్తాన్ : వాయువ్య పాకిస్తాన్‌లోని ఖైబర్ పఖ్తుంక్వా ప్రావిన్స్‌లో తాలిబన్ స్కూల్‌లోని మసీదులో శుకవారం పవర్‌ఫుల్ బాంబు పేలింది. ఈ బాంబు పేలుడు వల్ల మసీదులో ప్రార్థనలు చేస్తున్న ఐదుగురు మృతి చెందారు. డజన్లమందికిపైగా గాయపడినట్లు పోలీసులు వెల్లడించారు. రంజాన్ మాసం ముందు ఈ బాంబు పేలుడు జరిగిందని ఖైబర్ పఖ్తుంక్వా ప్రావిన్స్‌లోని జిల్లా పోలీసు చీఫ్ అబ్దుల్ రషీద్ తెలిపారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించామని ఆయన అన్నారు. ఈ ఘటనపై అధికారులు విచారణ జరుపుతున్నారని ఆయన పేర్కొన్నారు. అయితే ఈ ఘటనపై ఆఫ్ఘనిస్తాన్‌తో సంబంధమున్న తాలిబన్ ఏ గ్రూపు కూడా దాడికి పాల్పడినట్లు వెల్లడించలేదని మీడియా తెలిపింది. కాగా, పాకిస్తాన్‌లోని ఈ తాలిబన్ స్కూల్‌కి యూనివర్సిటీ ఆఫ్ జీహాద్ అనే పేరు ఉంది. ఎందుకంటే ఇందులోని విద్యార్థులకు ఉచితంగా భోజనం, దుస్తులు విద్యనందిస్తూ.. తాలిబన్లుగా మారుస్తారు.

## బద్రీనాథ్‌లో విరిగిపడిన మంచుచరియలు..

# చిక్కుకున్న 57 మంది కార్మికులు

**32 మంది రక్షించిన సహాయక బృందాలు**
**కొనసాగుతున్న సహాయక కార్యక్రమాలు**



డెహ్రాడూన్ : ఉత్తరాఖండ్‌లో హిమ ఖడ్గం విరుచుకుపడింది. చమోలి జిల్లాలోని సరిహద్దు గ్రామం మానా సమీపంలో శుక్రవారం ఉదయం ఆకస్మిక హిమపాతం కురవడంతో బోర్డర్స్ రోడ్స్ ఆర్గనైజేషన్ (బిఆర్ఒ)కు చెందిన 57 మంది కార్మికులు చిక్కుపోయారు. ఈ ప్రమాదం విషయం తెలిసినవెంటనే ఉత్తరాఖండ్ ఎస్‌డిఆర్ఎఫ్, ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలు సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. ఇప్పటి వరకూ 32 మందిని రక్షించాయి. శుక్రవారం రాత్రి వరకూ కూడా సహాయక కార్యక్రమాలు కొనసాగాయి. అయితే మంచు కురుస్తుండటం, వెలుతురు లేమి సహాయక కార్యక్రమాలకు అడ్డంకిగా మారాయి. ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ (ఐటిబిపి) సహాయం కూడా తీసుకున్నట్లు ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి వెల్లడించారు. ఆకస్మిక హిమపాతంతో మనా-బద్రీనాథ్ మధ్య ఉన్న బిఆర్ఒ శిబిరం పూర్తిగా మంచు కింద కూరుకుపోయిందని చమోలి జిల్లా మేజిస్ట్రేట్ సందీప్ తివారీ తెలిపారు. మానా అనేది టిబెట్ సరిహద్దులో భారత్‌కు చివరి గ్రామం. ఈ గ్రామం సముద్రమట్టానికి 3,200 మీటర్ల ఎత్తులో, బద్రీనాథ్‌కు మూడు కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఇక్కడ బిఆర్ఒ నేతృత్వంలో రహదారి పనులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే శుక్రవారం ఉదయం హిమపాతం కురవడంతో రహదారి నిర్మాణ పనుల్లో ఉన్న 57 మంది కార్మికులు చిక్కుపోయారు. కార్మికులను రక్షించడం కోసం ఆరు బృందాలను తరలించినట్లు ఎన్‌డిఆర్ఎఫ్ డైరక్టర్ జనరల్ పియూష్ ఆనంద్ తెలిపారు.

# కొన్నాళ్లు సైన్స్ అధ్యాపకుడిగా పనిచేశా

## కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్

దిల్లీ: కొన్నాళ్లపాటు తాను సైన్స్ అధ్యాపకుడిగా పని చేశానని కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా డీఆర్‌డీవో విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించిన ప్రదర్శనకు కేంద్ర రక్షణమంత్రి హాజరై ప్రసంగించారు. నోబెల్ గ్రహీత సర్ సీవీ రామన్ ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్‌ను కనుగొన్నారని.. ఆయన గౌరవార్థం ఏటా ఈరోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామని గుర్తు చేశారు. ప్రస్తుతం వ్యవసాయంతో పాటు అన్ని రంగాల్లో సైన్స్ ముఖ్యపాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. తాను కూడా సైన్స్ విద్యార్థినేనని.. కొన్నాళ్లు సైన్స్ అధ్యాపకుడిగా కూడా పనిచేసినట్లు పునరుద్ఘాటించారు. సైన్స్ వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులు గమనించాలని సూచించారు.




ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న విద్యార్థులనుద్దేశించి ప్రసంగించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. మానవ పరిణామ క్రమాన్ని, సైన్స్ అభివృద్ధిని విద్యార్థులు అధ్యయనం చేయాలని సూచించారు. ఇన్నోవేషన్, దేశ ప్రగతిలో విద్యార్థులదే కీలకపాత్రన్న ఆయన.. అందుకనుగుణంగా కొత్త ఆవిష్కరణలకు అలవాటుపడాలని పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులకనుగుణంగా ఉండాలన్నారు. నూతన ఆవిష్కరణలకు భారత్ హబ్‌గా రూపొందుతోందని పేర్కొన్నారు. దేశంలో సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతోందని, రక్షణ రంగంలోనూ అనేక మార్పులు తీసుకొస్తోందని తెలిపారు.




తెలుగురాష్ట్రం దినపత్రిక
https://epaper.teluguraastram.com




● దుబాయ్‌లో భారత్ మ్యాచ్‌లు..

# ‘అది అర్థం చేసుకోవడానికి రాకెట్ సైంటిస్ట్ కానక్కర్లేదు’

**ఛాంపియన్స్ ట్రోఫీలో టీమ్ఇండియా వరుసగా రెండు మ్యాచ్‌ల్లో గెలిచి సెమీస్‌కు చేరింది. టోర్నీకి పాకిస్థాన్ ఆతిథ్యమిస్తుండగా.. భారత్ మ్యాచ్‌లు మాత్రం దుబాయ్‌లో నిర్వహిస్తున్నారు. రోహిత్ సేన ఆడే సెమీఫైనల్ మ్యాచ్ కూడా దుబాయ్‌లోనే జరగనుంది. ఒకవేళ భారత్ ఫైనల్‌కు చేరితే ఆ మ్యాచ్ కూడా యూఏఈలోనే నిర్వహించేలా షెడ్యూల్ రూపొందించారు. భద్రతా కారణాల వల్ల టీమ్ఇండియాను పాకిస్థాన్‌కు పంపడానికి భారత్ నిరాకరించిన విషయం తెలిసిందే. అయితే, టీమ్ఇండియా ఒకే వేదికపై మ్యాచ్‌లు ఆడుతుండటం వల్ల భారీ ప్రయోజనం పొందుతోందని ఆసీస్ ప్లేయర్ ప్యాట్ కమిన్స్, ఇంగ్లండ్ కెప్టెన్ జోస్ బట్లర్, పాక్ హెడ్ కోచ్ అకీబ్ జావేద్ వ్యాఖ్యానించారు. ఇంగ్లండ్ మాజీలు మైకేల్ అథర్టన్, నాజర్ హుస్సేన్ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. తాజాగా ఈ జాబితాలో సౌతాఫ్రికా టాపార్డర్ బ్యాటర్ వాన్ డెర్ డస్సెన్ కూడా చేరాడు.**




దుబాయ్‌లోనే మ్యాచ్‌లు ఆడటం వల్ల టీమ్ఇండియాకు లాభం చేకూరుతోందన్న విషయాన్ని అర్థం చేసుకోవడానికి రాకెట్ సైంటిస్ట్ కానక్కర్లేదని డస్సెన్ పేర్కొన్నాడు. ‘ఇది కచ్చితంగా టీమ్ఇండియాకు ప్రయోజనం చేకూర్చుతుంది. ఒకేచోట, ఒకే హోటల్‌లో ఉంటూ అక్కడి మైదానంలోనే అవే పిచ్‌లపై ఆడితే కచ్చితంగా అడ్వాంటేజ్ ఉంటుంది. అది తెలుసుకోవాలంటే మీరు రాకెట్ సైంటిస్ట్ అయి ఉండక్కర్లేదు. ఆ ప్రయోజనాన్ని ఉపయోగించుకోవాల్సిన బాధ్యత వారిపై ఉంటుంది. సెమీ లేదా ఫైనల్‌లో ఎవరు ఆడతారో వారు అక్కడికి (దుబాయ్) వెళ్లాలి.

### ఆస్ట్రేలియా మ్యాచ్‌కు వర్షం ముప్పు.. రద్దయితే సెమీస్‌కు చేరేదెవరు?

ఆ జట్టుకు అక్కడి పరిస్థితులు కొత్తగా ఉంటాయి. టీమ్ఇండియా మాత్రం ఆ వాతావరణానికి అలవాటుపడి ఉంటుంది. దీంతో కొత్తగా అక్కడ ఆడుతున్న జట్టుపై ఒత్తిడి ఉంటుంది’ అని డస్సెన్ వివరించాడు. సౌతాఫ్రికా ప్రస్తుతం మూడు పాయింట్లతో గ్రూప్ బిలో అగ్రస్థానంలో ఉంది. ఒకవేళ ఆ జట్టు సెమీస్‌కు చేరితే దుబాయ్‌లో టీమ్ఇండియాతో (మార్చి 4) లేదా లాహోర్‌లో న్యూజిలాండ్‌తో (మార్చి 5) తలపడాల్సి ఉంటుంది. ఈ విషయంపై డస్సెన్ స్పందించాడు. తనవరకైతే దుబాయ్ కంటే లాహోర్‌లోనే ఆడటం సులభంగా ఉంటుందన్నాడు.

# ఒక్క విజయమూ లేకుండానే..

**చాలా ఏళ్ల తర్వాత ఓ ఐసీసీ టోర్నమెంట్‌కు ఆతిథ్యమిస్తున్నందుకు ఎంతో సంతోషపడ్డ పాకిస్థాన్‌కు తీవ్ర ఆశాభంగం! ఆ జట్టు కనీసం ఒక్క మ్యాచ్చైనా గెలవకుండానే ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి నిష్క్రమించింది. బంగ్లాదేశ్‌తో గురువారం పాక్ ఆడాల్సిన మ్యాచ్ (గ్రూప్-ఎ) వర్షం కారణంగా రద్దయింది.**




చాలా ఏళ్ల తర్వాత ఓ ఐసీసీ టోర్నమెంట్‌కు ఆతిథ్యమిస్తున్నందుకు ఎంతో సంతోషపడ్డ పాకిస్థాన్‌కు తీవ్ర ఆశాభంగం! ఆ జట్టు కనీసం ఒక్క మ్యాచైనా గెలవకుండానే ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి నిష్క్రమించింది. బంగ్లాదేశ్‌తో గురువారం పాక్ ఆడాల్సిన మ్యాచ్ (గ్రూప్-ఎ) వర్షం కారణంగా రద్దయింది. తమ తొలి రెండు మ్యాచ్‌ల్లో ఓడిన బంగ్లాదేశ్, పాకిస్థాన్‌లు ఇప్పటికే సెమీఫైనల్ రేసు నుంచి నిష్క్రమించాయి. ఈ నామమాత్రమైన మ్యాచ్‌లోనైనా గెలిచి టోర్నీని ముగించాలనుకుంది పాకిస్థాన్. కానీ నిరాశ తప్పలేదు. భారీ వర్షంతో రావల్పిండి మైదానంలో భారీగా నీరు చేరింది. పరిస్థితి మెరుగుపడకపోవడంతో అధికారులు మ్యాచ్‌ను రద్దు చేశారు. కనీసం టాస్ కూడా వేయలేదు. రావల్పిండి క్రికెట్ స్టేడియంలో వర్షం కారణంగా రద్దయిన రెండో మ్యాచ్ ఇది. ఇంతకుముందు దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా మ్యాచ్ కూడా జరగలేదు. ఇక సొంతగడ్డపై పేలవ ప్రదర్శనతో పాకిస్థాన్ తీవ్ర విమర్శలకు గురవుతోంది. ఆ జట్టు న్యూజిలాండ్ చేతిలో 60 పరుగుల తేడాతో, భారత్ చేతిలో 6 వికెట్ల తేడాతో పరాజయం పాలైంది. గ్రూప్-ఎలో పాక్ అట్టడుగు స్థానంలో నిలిచింది. పాక్‌తో సమానంగా రెండు మ్యాచ్‌లు ఓడినప్పటికీ, రన్‌రేట్‌లో మెరుగ్గా ఉన్న బంగ్లాదేశ్‌కే గ్రూప్‌లో మూడో స్థానం దక్కింది. “స్వదేశంలో బాగా ఆడాలనుకున్నాం. మాపై అంచనాలు భారీగా ఉన్నాయి. కానీ బాగా ఆడలేకపోయినందుకు నిరాశగా ఉంది” అని పాకిస్థాన్ కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ అన్నాడు. “గత కొన్ని మ్యాచ్‌ల్లో మేం తప్పులు చేశాం.

తప్పుల నుంచి నేర్చుకుంటామని ఆశిస్తున్నా” అని చెప్పాడు. భారత్‌తో మ్యాచ్‌లో తమపై తాము చాలా ఒత్తిడి పెట్టుకున్నామని పాక్ సహాయ కోచ్ అజార్ మహమూద్ అన్నాడు. తాము మెరుగుపడాల్సివుందని, ఛాంపియన్స్ ట్రోఫీలో ఫలితాలు తమకు ఆశ్చర్యం కలిగించాయని చెప్పాడు. నిరాశగా ఉంది.

శాంటో: మ్యాచ్ రద్దు కావడం నిరాశ కలిగించిందని బంగ్లాదేశ్ కెప్టెన్ నజ్ముల్ శాంటో అన్నాడు. “చాలా నిరాశగా ఉంది. ఈ మ్యాచ్ ఆడాలని ఎంతగానో కోరుకున్నాం. కానీ వాతావరణం మన చేతుల్లో లేదు. ఈ

# విదర్భ 379.. కేరళ 131/3



▶▶ ఆదిత్య సర్వాటె - 66 బ్యాటింగ్

**నాగ్‌పూర్:** విదర్భ, కేరళ మధ్య రంజీ ట్రోఫీ ఫైనల్ ఆసక్తికరంగా సాగుతోంది. తొలి రోజు విదర్భ ఆధిపత్యం ప్రదర్శించగా.. రెండో రోజు కేరళ కాస్త పుంజుకుంది. ఓవర్‌నైట్ స్కోరు 254/4తో గురువారం ఉదయం తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన విదర్భ 123.1 ఓవర్లలో 379 పరుగులకు ఆలౌటైంది. రెండో రోజు మరో 37.1 ఓవర్లాడిన విదర్భ 125 పరుగులు జోడించి మిగతా ఆరు వికెట్లు కోల్పోయింది. తొలి రోజే సెంచరీ చేసిన డానిష్ మాలేవర్ (153బీ 285 బంతుల్లో 15ఐ4, 3ఐ6).. రెండో రోజు 150 మార్కునూ దాటాడు. యశ్ ఠాకూర్ (25), కెప్టెన్ అక్షయ్ వడ్కర్ (23), నచికేత్ భూటె (32) చిన్న చిన్న భాగస్వామ్యాలు నమోదు చేసి విదర్భకు భారీ స్కోరు అందించారు. కేరళ బౌలర్లలో నిధీశ్ (3/61), ఈడెన్ యాపిల్ టామ్ (3/102), బాసిల్ (2/60), జలజ్ సక్సేనా (1/72) సఫలమయ్యారు.

అనంతరం బ్యాటింగ్ ఆరంభించిన కేరళ.. ఆట చివరికి 39 ఓవర్లలో 3 వికెట్లకు 131 పరుగులు సాధించింది. పేసర్ దర్శన్ నాల్కండే (2/22) విజృంభించడంతో ఆరంభంలో కేరళ తడబడింది. మొదటి ఓవర్లోనే ఓపెనర్ రోహన్ కున్నుమ్మాల్ (0)ను దర్శన్ క్లీన్‌బౌల్డ్ చేశాడు. ఇన్నింగ్స్ మూడో ఓవర్లో మరో ఓపెనర్ అక్షయ్ చంద్రన్ (14)ను దర్శన్ వెనక్కి పంపాడు. దీంతో 14 పరుగులకే కేరళ రెండు వికెట్లు కోల్పోయింది. ఈ సమయంలో ఆదిత్య సర్వాటె (66 బ్యాటింగ్‌బీ 120 బంతుల్లో 10ఐ4), అహ్మద్ ఇమ్రాన్ (37బీ 83 బంతుల్లో 3ఐ4) జట్టును ఆదుకున్నారు. వీరిద్దరు జాగ్రత్తగా ఆడుతూ జట్టు స్కోరును 100 పరుగులు దాటించారు. అయితే క్రీజులో కుదురుకున్న ఇమ్రాన్‌ను యశ్ ఠాకూర్ (1/45) ఔట్ చేశాడు. ఆదిత్య, ఇమ్రాన్ మూడో వికెట్‌కు 93 పరుగులు జోడించారు. ఆదిత్య, కెప్టెన్ సచిన్ బేబీ (7 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. విదర్భ

# నేను సమస్యా, పరిష్కారమా అన్నది ఆలోచించాలి



**లాహోర్:** ఛాంపియన్స్ ట్రోఫీలో అఫ్గానిస్తాన్ చేతిలో ఓటమి నేపథ్యంలో తన సారథ్య భవిష్యత్తుపై భావద్వేగ నిర్ణయం తీసుకోబోనని ఇంగ్లాండ్ కెప్టెన్ జోస్ బట్లర్ తెలిపాడు. తాను సమస్యలో భాగమా? లేదా పరిష్కారంలోనా? అన్నది విశ్లేషించుకుంటానని చెప్పాడు. “ఛాంపియన్స్ ట్రోఫీలో ఫలితాలు మేం కోరుకున్నట్లుగా రాలేదు. వ్యక్తిగతంగా అన్ని అంశాల్ని నేను పరిగణలోకి తీసుకోవాలి. పరిమిత ఓవర్ల క్రికెట్లో ఇంగ్లాండ్ ఉండాల్సిన చోటుకి జట్టుగా తిరిగి తీసుకురావాలి. ఇప్పటికిప్పుడు భావోద్వేగపూరిత నిర్ణయాలు తీసుకోవడం లేదు. ఆలోచించడానికి కొద్దిగా సమయం కావాలి. నేను సమస్యలో భాగమా? లేదా పరిష్కారంలోనా? అన్నది వ్యక్తిగతంగా విశ్లేషించుకోవాలి” అని బట్లర్ పేర్కొన్నాడు.

# అఫ్గాన్, ఆస్ట్రేలియా మ్యాచ్‌కు వర్షం ముప్పు.. రద్దయితే సెమీస్‌కు చేరేదెవరు?







**పాకిస్థాన్‌లో జరుగుతున్న ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లకు వరుణుడు ఆటంకం కలిగిస్తున్నాడు. ఇప్పటికే రావల్పిండి వేదికగా జరగాల్సిన ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా మ్యాచ్‌తోపాటు పాకిస్థాన్, బంగ్లాదేశ్ మ్యాచ్ వర్షం కారణంగా ఒక్క బంతి పడకుండానే రద్దయ్యాయి. ఎడతెరిపి లేని వర్షం కురవడంతో ఈ రెండు మ్యాచ్‌లు కనీసం టాస్ కూడా వేయకుండానే వర్షార్పణం అయ్యాయి. నేడు (శుక్రవారం) లాహోర్ వేదికగా అఫ్గానిస్థాన్, ఆస్ట్రేలియాల మధ్య జరగాల్సిన కీలక మ్యాచ్‌కూ వరుణుడి గండం పొంచి ఉంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు ఇతర సమీకరణాలతో సంబంధం లేకుండా సెమీ ఫైనల్ బెర్తు ఖరారు చేసుకుంటుంది.**

ఇంగ్లాండ్‌కు షాకిచ్చి జోరుమీదున్న అఫ్గాన్ కంగారులను కంగుతినిపించాలని సెమీస్‌కు దూసుకెళ్లాలని ప్రణాళికలను రచిస్తోంది. గతేడాది టీ20 ప్రపంచకప్‌లో ఆసీస్‌ను అఫ్గాన్ మట్టికరిపించిన సంగతి తెలిసిందే. అయితే, అఫ్గాన్ ఆశలపై వరుణుడు నీళ్లు చల్లేలా ఉన్నాడు. ఎందుకంటే శుక్రవారం లాహోర్‌లో వర్షం కురిసే అవకాశాలు 75 శాతం ఉన్నాయి. రాత్రిపూట భారీ వర్షం పడే ఛాన్స్ ఉంది. ఒకవేళ వర్షం కారణంగా మ్యాచ్ రద్దయితే ఆస్ట్రేలియా నాలుగు పాయింట్లతో సెమీస్ బెర్త్ ఖరారు చేసుకుంటుంది.

అఫ్గాన్ మూడు పాయింట్లతో టోర్నీ నుంచి నిష్క్రమిస్తుంది. అంతేకాదు ఇప్పటికే మూడు పాయింట్లతో గ్రూప్ బిలో ఉన్న సౌతాఫ్రికా.. ఇంగ్లాండ్‌తో జరగాల్సిన చివరి లీగ్ మ్యాచ్‌తో సంబంధం లేకుండా నాకౌట్‌కు చేరుతుంది. ఎందుకంటే అఫ్గాన్ (-0.990) కంటే సౌతాఫ్రికా (o2.140) నెట్ రన్‌రేట్ ఎక్కువగా ఉంది. ఇక, గ్రూప్-ఎలో ఇప్పటికే భారత్, న్యూజిలాండ్ సెమీస్‌కు చేరిన సంగతి తెలిసిందే. ఆదివారం ఈ రెండు జట్ల మధ్య జరిగే మ్యాచ్‌లో గెలిచిన టీమ్ గ్రూప్‌లో అగ్రస్థానంలో నిలుస్తుంది.

# ధోని.. ఆఖరాట?



**చెన్నై:** ఐపీఎల్ వచ్చిందంటే గత కొన్ని సీజన్లుగా ఒక ఆటగాడి మీదే అభిమానుల దృష్టి నిలుస్తోంది. అతడే మహేంద్రసింగ్ ధోని. ఈ చెన్నై సూపర్‌కింగ్స్ స్టార్ ఆడే చివరి టోర్నీ ఇదే అంటూ ఊహాగానాలు రేగడం.. తర్వాతి సీజన్లోనూ అతడు కనబడడం మామూలైంది. గతేడాది ఐపీఎల్‌తోనే మహి వీడ్కోలు చెబుతాడనుకుని అభిమానులు భారీగా స్టేడియాలకు తరలి వచ్చారు. కానీ ధోని 2025లోనూ ఆడతాడని తెలిసి సంతోషించారు. ఈ నేపథ్యంలో కొత్త సీజన్ కోసం సీఎస్కే ఇప్పటికే సన్నాహక శిబిరం మొదలుపెట్టింది. గురువారం ధోని చెన్నై విమానాశ్రయానికి చేరుకున్నాడు. కానీ అందులో విశేషమేమీ లేదు. అతడు ధరించిన టీషర్ట్ మీద ఉన్న స్లోగన్‌లోనే ఉంది అసలు కథ! “వన్ లాస్ట్ టైమ్” అనే సందేశం ఉన్న టీషర్ట్ ధరించి చెన్నైలో దిగాడు. ఈ స్లోగన్‌లో అక్షరాలు టెలి కమ్యునికేషన్ మోర్స్ కోడ్‌లో ఉన్నాయి. దీంతో ధోనికి ఇదే చివరి ఐపీఎల్ అని సామాజిక మాధ్యమాల్లో మళ్లీ చర్చ మొదలైంది. “ఏడాదిలో రెండు నెలలు మాత్రమే క్రికెట్ ఆడతాను. దీని కోసం ఆరు నుంచి ఎనిమిది నెలలు కష్టపడాల్సి ఉంటుంది. ఎందుకంటే ఐపీఎల్ చాలా కఠినమైన టోర్నీ. మన వయసు ఎంత అన్నది ఎవరూ పట్టించుకోరు. ఆటనే చూస్తారు” అని ఇటీవల ధోని అన్నాడు. 2023 ఐపీఎల్‌లో కెప్టెన్‌గా చెన్నైకి టైటిల్‌ను అందించిన ధోని.. గతేడాది రుతురాజ్ గైక్వాడ్‌కు సారథ్యాన్ని అప్పగించి ప్లేయర్‌గా మాత్రమే బరిలో దిగిన సంగతి తెలిసిందే.

## డిజిటల్ ఎంట్రీ ఇచ్చేసిన 'సుజల్ 2'




సౌత్ ఇండియన్ స్టార్ నటి ఐశ్వర్య రాజేష్ ఇటీవలే 'సంక్రాంతికి వస్తున్నాం' అనే సినిమాతో భారీ బ్లాక్ బస్టర్ విజయంని అందుకున్నారు. స్టార్ నటి యొక్క 2022 సూపర్ హిట్ తమిళ వెబ్ సిరీస్ సుజల్: ది వోర్టెక్స్ కు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సీక్వెల్ అయిన సుజల్ 2 ఫిబ్రవరి 28, 2025 నుండి అమెజాన్ ప్రైమ్ వీడియోలో ప్రసారంకి అందుబాటులో ఉంది. విక్రమ్ వేద దర్శకుడు ద్వయం పుష్కర్ మరియు గాయత్రి చేత సృష్టించబడిన రెండవ సీజన్ తెలుగుతో సహా అన్ని ప్రధాన భారతీయ భాషలలో ప్రసారం అవుతుంది. ఐశ్వర్య రాజేష్ మరియు కాతిర్ తమ పాత్రలను తిరిగి ప్రదర్శిస్తారు. వాల్వాచర్ ఫిల్మ్స్ నిర్మించిన సుజల్: వోర్టెక్స్ సీజన్ 2 ను ప్రశంసలు పొందిన దర్శకులు బ్రామా మరియు సర్జున్ కెఎమ్ నిర్మిస్తున్నారు. ఈ సమిష్టి తారాగణంలో లాల్, శరవణన్, గౌరీ కిషన్, మోనిషా బ్లెస్, సయూక్త విశ్వనాథన్, శ్రీషా, భిరామి బోస్, నిఖిల శంకర, రిని, కలైవానీ భాస్కర్, మరియు అశ్విని నంబియార్ ముఖ్య పాత్రలలో నటిస్తున్నారు. ఉత్సాహాన్ని జోడిస్తే, మంజిమా మోహన్ మరియు కయాల్ చంద్రన్ ప్రత్యేక రోల్స్ లో కనిపించనున్నారు.

## 'కన్నప్ప' టీజర్ విడుదలకి టైమ్ లాక్




విష్ణు మంచు నటిస్తున్న 'కన్నప్ప' చిత్రంలో ప్రీతి ముకుందన్ కథానాయికగా నటిస్తుంది. ఈ సినిమాలో మంచు విష్ణు కుమారుడు మరియు మోహన్ బాబు మనవడు అవ్రమ్ మంచు తొలిసారిగా నటించబోతున్నారు. అవ్రామ్ టైటిల్ క్యారెక్టర్ యొక్క చిన్న వెర్షన్‌ను పోషిస్తాడు. ఈ చిత్రం శివుని యొక్క గొప్ప భక్తులలో ఒకరిగా గౌరవించబడే పురాణ యోధుడు కన్నప్ప కథను చెబుతుంది. ఈ చిత్రం ఏప్రిల్ 25, 2025న విడుదల కానుంది. తాజాగా మూవీ మేకర్స్ ఈ సినిమా యొక్క ట్రైలర్ ని మార్చి 1న ఉదయం 11 గంటలకి విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఈ విషయాన్ని తెలియజేసేందుకు ప్రొడక్షన్ హౌస్ సోషల్ మీడియాలో సరికొత్త పోస్టర్ ని విడుదల చేసింది. ఈ సినిమాలో విష్ణు మంచుతో కలిసి బ్రహ్మాగా మోహన్ లాల్, నందిగా ప్రభాస్, శివుడిగా అక్షయ్ కుమార్ మరియు పార్వతిగా కాజల్ అగర్వాల్ ఉన్నారు. ఈ చిత్రంలో మోహన్ బాబు, ముఖేష్ రిషి, శరత్‌కుమార్, బ్రహ్మానందం, రఘుబాబు, మధు, ఐశ్వర్య భాస్కరన్, ప్రీతి ముకుందన్, సప్తగిరి, సంపత్, దేవరాజ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి స్టీఫెన్ దేవస్సీ సంగీతం అందిస్తున్నారు. ఏవీఏ ఎంటర్‌టైన్‌మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై మోహన్ బాబు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

## 'టుక్ టుక్' టీజర్ విడుదలకి తేదీ లాక్

సుప్రీత్ కృష్ణ దర్శకత్వం వహించిన రాబోయే చిత్రం 'టుక్ టుక్' దాని తాజా మరియు విలక్షణమైన భావనతో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధంగా ఉంది. ఈ సినిమాలో హర్ష రోషన్, కార్తికేయా దేవ్, స్టీవెన్ మధు, సాన్వి మేఘానా మరియు నిహాల్ కొధతి ప్రధాన పాత్రలలో నటిస్తున్నారు. చిత్రీకరణ పూర్తయినందున ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్‌లో ఉంది. తాజాగా ఇప్పుడు మూవీ మేకర్స్ ఈ సినిమా టీజర్ ని మార్చి 3న విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఈ విషయాన్ని తెలియజేసేందుకు చిత్ర బృందం సోషల్ మీడియాలో సరికొత్త పోస్టర్ ని విడుదల చేసింది. ఈ చిత్రం మార్చి 21న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ చిత్రాన్ని రాహుల్ రెడ్డి, లోకు శ్రీ వరుణ్, శ్రీరాములా రెడ్డి, మరియు సుప్రీత్ సి. కృష్ణ చిత్రవాహిని అండ్ %ౕ+% సినిమాస్ బ్యానర్ పై నిర్మిస్తున్నారు.



## 'శివాంగి' ట్రైలర్ విడుదల అప్పుడే..

ఆనందీ మరియు వరలక్ష్మి శరత్ కుమార్ నటించిన ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మహిళా-కేంద్రీకృత థ్రిల్లర్ "శివంగి" చిత్రం మార్చి 7న థియేటర్లలో విడుదల కానుంది. ఇటీవల విడుదల చేసిన టీజర్ గణనీయమైన సంచలనం సృష్టించింది. ఈ సినిమాలో జాన్ విజయ్ మరియు డాక్టర్ కోయా కిషోర్ కీలక పాత్ర పోషిస్తున్నారు. తాజాగా మూవీ మేకర్స్ ఈ సినిమా ట్రైలర్ ని మార్చి 1న విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఈ విషయాన్ని తెలియజేసేందుకు ప్రొడక్షన్ హౌస్ సోషల్ మీడియాలో సరికొత్త పోస్టర్ ని విడుదల చేసింది. ఈ చిత్రం యొక్క సాంకేతిక అంశాలు థ్రిల్లర్ అనుభవాన్ని మరింత పెంచుతాయి, ఎ.హెచ్. కషీఫ్ మరియు ఎబెనెజర్ పాల్ సంగీతంతో, కీలక క్షణాలకు తీవ్రతను జోడిస్తాయి. భరణి కె. ధారాన్ యొక్క సినిమాటోగ్రఫీ ఈ చిత్రం యొక్క గ్రిప్పింగ్ వాతావరణాన్ని మెరుగుపరుస్తుంది, ఇది దృశ్యపరంగా లీనమయ్యే అనుభవాన్ని సృష్టిస్తుంది. దేవరాజ్ భరణీ ధరణ్ దర్శకత్వం వహించిన ఈ సినిమాని ఫస్ట్ కాపీ మూవీస్ బ్యానర్ పై నరేష్ బాబు పి నిర్మించారు.



## శ్రీ విష్ణు 'మృత్యుంజయ్' టైటిల్ టీజర్ విడుదల




తెలుగులో వరుస సినిమాలతో దూసుకుపోతున్న కథానాయకుడు శ్రీ విష్ణు, తన ప్రతి సినిమాతో ప్రేక్షకులను అలరిస్తున్నారు. నేటి తరం యువ హీరోలలో ఆయనది ప్రత్యేకమైన శైలి. ఆయన చేస్తున్న ప్రతి సినిమా ఒక కొత్త జానర్‌ను ఆమోదిస్తూ, కొత్త కంటెంట్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ప్రస్తుతం శ్రీ విష్ణు చేతిలో అరడజనుకు పైగా సినిమాలు ఉన్నాయి, వాటిలో ఒకటి 'మృత్యుంజయ్'. ఈ చిత్రం షా కిరణ్ దర్శకత్వంలో రూపొందుతోంది. రమ్య గుణ్ణం సమర్పణలో లైట్ బాక్స్ మీడియా మరియు పిక్చర్ పర్ఫెక్ట్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్స్‌పై సందీప్ గుణ్ణం, వినయ్ చిలకపాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రెబా జాన్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రం, ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ జానర్‌లో రూపొందుతుంది. ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్ టీజర్ శుక్రవారం శ్రీ విష్ణు పుట్టినరోజు సందర్భంగా విడుదలైంది. టీజర్‌లో వినిపిస్తున్న "గేమ్ ఓవర్ జయ్" అనే డైలాగ్, ఈ చిత్రంలో ఆసక్తికరమైన ట్విస్ట్‌కి సంకేతం ఇస్తోంది. ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ సినిమా, అద్భుతమైన కథతో ప్రేక్షకులను ఆకర్షించనుంది.

**శ్రీ విష్ణు పాత్ర**

ఈ చిత్రంలో శ్రీ విష్ణు ఇన్వెస్టిగేటర్ పాత్రలో కనిపించనున్నారు. టీజర్‌లో ఆయన కఠినమైన పాత్రలో కనిపిస్తూ, కొన్ని గలికిలైన సన్నివేశాలలో ఉన్నారు. ఇక చివర్లో "నేను చెప్పే వరకు గేమ్ ఫినిష్ కాదు" అనే డైలాగ్‌తో శ్రీ విష్ణు పాత్ర మరింత ఆసక్తికరంగా మారుతోంది. ఈ పాత్ర అతని కెరీర్‌లో మరో ప్రత్యేకమైన చిత్రంగా నిలిచిపోతుంది.

**హీరోయిన్ మరియు ఇతర నటీనటులు**

రెబా జాన్ ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రం రెబా జాన్‌కు మంచి అంచనాలు పెంచుతుంది. కథలోని కీలక పాత్రలతో పాటు ఇతర నటీనటులు కూడా చాలా కీలకమైన పాత్రలు పోషిస్తారు.

**టెక్నికల్ టీమ్**

ఈ చిత్రానికి విద్యాసాగర్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఆయన తన అత్యుత్తమ ఫోటోగ్రఫీతో ఈ చిత్రాన్ని ప్రేక్షకులకు మరింత ఆకర్షణీయంగా చూపించేలా చేస్తున్నారు. కాలభైరవ సంగీతం సమకూరుస్తుండగా, శ్రీకర్ ప్రసాద్ ఈ చిత్రానికి ఎడిటర్‌గా పని చేస్తున్నారు. మనీషా.ఎ.దత్ ప్రొడక్షన్ డిజైనర్‌గా వ్యవహరిస్తున్నారు.

**పోస్ట్ ప్రొడక్షన్**


చిత్రీకరణ పూర్తయ్యింది, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఈ చిత్రం త్వరలో విడుదల తేదీని ప్రకటించనున్నారు. ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌ను తీసుకుని, శ్రీ విష్ణు తన అభిమానులను మరోసారి అలరించబోతున్నారు.

**సినిమా అంచనాలు**

'మృత్యుంజయ్' సినిమా సినిమాటోగ్రఫీ, సంగీతం, కథ, చిత్రీకరణ సర్వం అత్యంత ఉత్తమంగా ఉండబోతుందని ఆశిస్తున్నారు. శ్రీ విష్ణు పాత్రకు సంబంధించిన అనేక అంశాలు ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచుతున్నాయి. ఈ చిత్రం ప్రేక్షకులను మరింత గట్టి కథతో ఆకట్టుకోవడం ఖాయంగా కనిపిస్తోంది.

**ఇతర ప్రాజెక్టులు**

శ్రీ విష్ణు ప్రస్తుతం ఎన్నో కొత్త సినిమాలతో బిజీగా ఉన్నారు. ప్రతి సినిమా అనంతరం, ఆయన కొత్త జానర్‌ను తాలూకు కథలతో తన నటనను మరింత పెంచుకుంటున్నారు. 'మృత్యుంజయ్' సినిమాతో ఆయన చేస్తున్న ప్రయాణం మరింత రంజిస్తుంది.



## తల్లి కాబోతున్న కియారా అద్వానీ

బాలీవుడ్ హీరోయిన్ కియారా అద్వానీ, సిద్ధార్థ్ మల్హోత్రా గుడ్ న్యూస్ చెప్పారు.త్వరలోనే తాము తల్లిదండ్రులము కాబోతున్నామంటూ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు."మా జీవితానికి సంబంధించిన అద్భుతమైన బహుమతి త్వరలోనే రానుంది" అంటూ బేబీ ఎమోజీని షేర్ చేశారు.

గత నెలలో కియారా ఆరోగ్యం గురించి కొన్ని వదంతులు వినిపించాయి. అనారోగ్య సమస్యలతో ఆసుపత్రిలో చేరిందన్న వార్తలు కూడా సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయి. అందుకే 'గేమ్ ఛేంజర్' మూవీ ట్రైలర్ లాంచ్ కార్యక్రమానికి హాజరు కాలేకపోయిందని టాలీవుడ్ వర్గాలు పేర్కొన్నాయి. అయితే, ఇప్పుడు ఈ గుడ్ న్యూస్‌తో ఆమె అభిమానుల్లో ఆనందం నెలకొంది.

**తల్లి కానున్న కియారా**

కియారా, సిద్ధార్థ్ మల్హోత్రా జంట 2023 ఫిబ్రవరి 7న రాజస్థాన్‌లో వైభవంగా వివాహం చేసుకుంది. 'షేర్షా' సినిమా సెట్స్‌లో వీరిద్దరూ ప్రేమలో పడ్డారు. ఈ ప్రేమకథ 2019లో మొదలై, 2021లో ఇద్దరు తమ కుటుంబ సభ్యులను కలుసుకుని సంబంధాన్ని అధికారికంగా మార్చుకున్నారు. ఇటీవలే తమ రెండో వివాహ వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకున్న ఈ జంట, ఇప్పుడు తల్లిదండ్రులుగా మారబోతున్నట్లు ప్రకటించారు.

కియారా 2014లో 'ఫగ్లీ' సినిమా ద్వారా సినీరంగ ప్రవేశం చేసింది. కానీ ఆమెకు గుర్తింపు తెచ్చిన చిత్రం 'ఎం.ఎస్.ధోని: ది అన్‌టోల్డ్ స్టోరీ' (2016). తర్వాత షాహిద్ కపూర్‌తో కలిసి చేసిన 'కబీర్ సింగ్' సినిమాతో భారీ స్టార్‌డమ్‌ను సాధించింది. అలాగే, సిద్ధార్థ్ మల్హోత్రాతో కలిసి 'షేర్షా' చిత్రంలో నటించి, ఆ సినిమా బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచింది.కియారా, సిద్ధార్థ్ లు తల్లిదండ్రులు కాబోతున్నారని తెలియగానే బాలీవుడ్ సెలబ్రిటీలు, అభిమానులు సోషల్ మీడియాలో వీరికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఇప్పటికే ఈ వార్త వైరల్ అవుతోంది.

'షేర్షా' సినిమా సెట్స్‌లో వారిద్దరూ ప్రేమలో పడ్డారు. ఇటీవలే వారు తమ రెండవ వివాహ వార్షికోత్సవాన్ని జరుపుకున్నారు. రెండేళ్ల పెళ్లయిన తర్వాత కియారా శుభవార్త చెప్పింది.కియారా, సిద్ధార్థ్ తొలిసారి 'లస్ట్ స్టోరీస్' సినిమా ముగింపు పార్టీలో కలిశారు. ఈ పరిచయం మొదట స్నేహంగా, ఆ తర్వాత క్రమంగా ప్రేమగా మారింది. 2019 లో, ఇద్దరూ డేటింగ్ చేస్తున్నట్లు పుకార్లు పుట్టుకొచ్చాయి. ఆ తర్వాత 2021లో, కియారా , సిద్ధార్థ్ ఒకరి కుటుంబాలను ఒకరు కలుసుకున్నారు.

TELUGU RASTRAM . Printed, Published and Owned by AITHABATHULA RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: AITHABATHULA RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339